# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 19 ఫిబ్రవరి 2024 : పేజీలు 11


## వేముల మండలాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తాం

-ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

వివరాలు 8లో



# అప్పులు ఫుల్ అభివృద్ధి నిల్

### -సంక్షోభంలో సంక్షేమం ఇది జగన్ పాలన

### -డాక్టర్.నర్రెడ్డి తులసి రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అప్పులు ఫుల్ అభివృద్ధి నిల్ సంక్షోభంలో సంక్షేమం పేరుతో జగన్ రాష్ట్ర దోచుకుంటున్నారని డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. ఆదివారం జమ్మలమడుగు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంచాల పుష్పరాజు అధ్యక్షతన జరిగింది. రామాయణాన్ని కట్టే, కొట్టే,తెచ్చే అని మూడు ముక్కల్లో చెప్పినట్లు అప్పులు ఫుల్ అభివృద్ధి నిల్, సంక్షోభంలో సంక్షేమం అని మూడు మాటల్లో జగన్ పాలనను చెప్పవచ్చని మాజీ రాజ్యసభ సభ్యులు,రాష్ట్ర కాంగ్రెస్ మీడియాచైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. జమ్మలమడుగులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్‌పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప అయిందన్నారు. 1956 నుండి 2014 వరకు 58 సంవత్సరాలలో నీలం సంజీవరెడ్డి మొదలుకొని కిరణ్ కుమార్ రెడ్డి వరకు 16 మంది ముఖ్యమంత్రుల పాలనా కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు లక్ష కోట్ల రూపాయలు. 2014 నుండి 2019 వరకు ఐదు సంవత్సరాల

మిగతా 2లో



# ఎల్లాగడ్డ కబ్జాలకు అడ్డా..

కొత్త కొత్త పేర్లతో దర్జాగా కబ్జాలు చేసేస్తున్న వైనం,,,

శవాన్ని పూడ్చడానికి కూడా ఆరడుగులు జాగా కరువు

కోట్ల రూపాయల భూములు పరులపాలు,,,

అందినకాడికి స్వాహా,,,

పూడ్చుకునెందుకు అయినా జాగా చూపించాలని గ్రామస్థుల వేడుకోలు,,

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఎల్లాగడ్డ. పార్లమెంటు నియోజకవర్గ కేంద్రమైన రాజంపేట పట్టణానికి ఆనుకుని హైవేకున్న బోయినపల్లెకు, పదకవితా పితామహుడైన అన్నమాచార్యుల సొంత గ్రామమైన తాళ్లపాకకు మధ్యలో ఉంటుంది. బంజరు భూములు, కుంటలు, చెరువులు, గయాలు, గ్రామనత్తాలు, స్మశానాలు, మాన్యాలు, ప్రభుత్వ భూములు ఊరిచుట్టూ వందల ఎకరాలున్నా అక్కడ నివసించే పేదలు మాత్రం తమవాళ్లు ఎవరైనా చనిపోతే పూడ్చుకోడానికో, కాల్చుకోడానికో ఆరడుగుల ఖాళీజాగా కూడా లేదని వాపోతున్నారు. అదేమంటే బడాబాబులు కబ్జాలు చేసేసి అడుగు పెట్టనివ్వడం లేదంట. ఇది ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చిన సమస్య కూడా కాదంట. చాలా ఏళ్లుగా అధికారులకు చెబుతూనే ఉన్నారంట. అయితే అధికారులు మాత్రం ఎక్కడ కాస్త ఖాళీగా ఉన్నా బడాబాబులకు దారాదత్తం చేసేస్తున్నారు. ఏదైనా ఇబ్బంది వస్తుందనుకుంటే కోసి భాగాలేసినట్లు రెండు మూడు సెంట్లుగా సబ్ డివిజన్ చేసి మరీ కట్టబెడుతున్నారు. బోయినపల్లి వద్దనున్న తాళ్లపాక ఆర్చిలో నుండి వంద మీటర్లు లోపలికిపోతే యల్లాగడ్డ మొదలవుతుంది. ఇదికారంపల్లి పంచాయతీ, మన్నూరు రెవెన్యూ గ్రామం కిందకొస్తుంది. కరెక్టుగా ఇక్కడి నుంచి మొదలై రోడ్డుకు ఇరుపక్కలా సర్వే నెంబర్లు 52, 53, 54 ఇలా కనీసమంటే అరకిలో మీటరు దూరం వరకూ ప్రభుత్వ భూములున్నాయి. అయితే ఇవన్నీ భోగస్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పేరిట, విద్యాసంస్థులు, అలినేశన్ పేరిట కబ్జాకు గురైనట్లు సమాచారం. ఆ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని మళ్లీ ఊరు మొదలవుతుంది. ఇక్కడి నుంచి తాళ్లపాక రెవెన్యూ పొలం ఉంటుంది. సర్వే నెంబర్ 1062లో 114 ఎకరాల కుంట,

మిగతా 2లో

# మినరల్ వాటర్ ప్లాంట్లపై నిఘా ఏదీ?

- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్లు!
-స్టిక్కర్లకే పరిమితమైన ఐఎస్ఐ మార్క్
-అధిక ధరలకు ఫిల్టర్ నీరు
-చూసి చూడనట్లు సంబంధిత అధికారులు.!



**అన్నమయ్య,మేజర్ న్యూస్:** ప్రజలు ప్రతి ఒక్కరు ఫిల్టర్ వాటర్ పై మొగ్గు చూపడంతో అధిక ధరలకు ఫిల్టర్ నీళ్లు అమ్ముతూ వాటర్ ఫిల్టర్ యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు. అధిక ధరలు సరే ధరలకు తగ్గట్టుగా వాటర్ ప్లాంట్ యజమానులు నిబంధనలు పాటిస్తున్నారా అదిలేదని ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా మినరల్ వాటర్ ప్లాంట్ వారు వాటర్ లో సరియైన కెమికల్స్ కలుపుతున్నారా లేదా ప్లాంట్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతున్నారా లేదా అదే విధంగా గల్లీగల్లీలో తీసుకుపోయి విక్రయించే నీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచుతున్నారా లేదా ప్లాంట్ వద్ద మంచినీరు వాడుతున్నారా ఉప్పునీరు వాడుతున్నారా అని ప్రశ్నించే అధికారులు కానరావడంలేదని దీంతో అన్నమయ్య జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పదుల సంఖ్యలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది. ప్లాంటు వారు 20 లీటర్ల క్యాను పది రూపాయలు 16 లీటర్ల క్యాన్ 8 రూపాయలు విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు. సరైన వాటర్ తీసుకోకపోవడం వల్ల, ఫ్లోరైడ్ వాటర్‌తోనే మోకాళ్ళ నొప్పులు వస్తున్నాయని వైద్య అధికారులు కూడా చెప్పడం ఎక్కువగా నీటితోనే మోకాళ్ళ నొప్పులు వస్తాయని చెప్పడంతో ప్రజలలో కాస్త భయభ్రాంతులను గురిచేస్తోంది. డబ్బులు తీసుకున్న ప్రజలకు

మిగతా 2లో

# వామ్మో,,, బిల్డప్ బాబాయ్‌లు



ఓట్లు తక్కువ బిల్డప్ ఎక్కువ,,,

పార్టీలో అంతా మేమే అన్నట్లు ఫోజులు,,,

కష్టపడే వారికి గుర్తింపు రాకుండా అడ్డు,,,

బాగా నమ్మించి అవతల పార్టీకి సమాచారం చేరవేత

గోడ మీద పిల్లిలా వ్యవహరిస్తున్న బిల్డప్ బాబాయ్ లు

అన్ని పార్టీల్లోనూ భజన పరులదే హవా,,,

ఓట్లు లేకపోయినా బడా నాయకులు గా ఫోజులు,,

వీళ్ళను నమ్ముకుంటే రాబోయే ఎన్నికల్లో నట్టేట మునగడమే,,,

పారాహుషార్ అంటున్న కరుడుగట్టిన కార్యకర్తలు,,,

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో అన్ని పార్టీలలోనూ పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసే నిజమైన కార్యకర్త కంటే నాలుగు ఓట్లు లేకపోయినా నానా హంగామా చేస్తూ పార్టీనంత తామే నడుపుతున్నట్లు ఫోజులు కొట్టే బిల్డప్ బాబాయ్ ల హవానే ఎక్కువగా కనిపిస్తుంది. వీరు గ్రామస్థాయిలోకి వెళితే స్వంతంగా నాలుగు ఓట్లు కూడా వేయించే సత్తా లేకపోయినా నాయకుల వద్ద కూర్చొని భజన చేస్తూ, వాళ్ళ అడుగులకు మడుగులు

మిగతా 2లో

## ఇబ్బందులుపడ్డ ప్రయాణికులు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా రాజంపేట లో ఆదివారం పట్టణ ప్రాంతాలకు గ్రామీణ ప్రాంతాలకువెళ్లే ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు ఉదయం నుండి పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ లలో ప్రయాణికులు బస్సులు రాక పోవడం తో చిన్న పిల్లలు వృద్దులు మహిళలు చాలా ఇబ్బందులు పడ్డారుఎప్పుడో ఒకబస్సు వస్తే ప్రయాణికులు ఎక్కువ ఉండడం తో తోపు లాటలుతో ఇబ్బంది కర పరిస్థితి ఏర్పడింది ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అనంతపురం రాప్తడు లో జరుగుతున్న సిద్ధం సభ కి రాజంపేట డిపో లో 74 బస్సులుండగా 54 బస్సులు వెళుతుండటంతో కడప తిరుపతి వెళ్లే ప్రయాణికులకు చాలా ఇబ్బంది కర పరిస్థితి ఏర్పడింది ఎక్కడో జరిగే కార్యక్రమానికి ఇక్కడి నుండి ఇన్ని బస్సులు కేటాయిస్తే ప్రయాణికుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నిస్తున్న ప్రజలు.ఇలాంటి సమస్య తిరిగి జరుగకుండా చూడాలని ఆర్ టి సి అధికారులను ప్రజలు కోరుతున్నారు.




## గత పాలకులు విస్మరించిన కూరగాయల మార్కెట్ నిర్మాణం వైసీపీనే పూర్తిచేస్తోంది : ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** గత పాలకులు విస్మరించిన ప్రొద్దుటూరు కూరగాయల మార్కెట్ నిర్మాణాన్ని ప్రస్తుతం తమ వైసీపీ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆదివారం ప్రొద్దుటూరు లోని నూతనంగా నిర్మించిన తాత్కాలిక కూరగాయల మార్కెట్ నందు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రచారం నిర్వహించారు. త్వరలోనే అధునాతన కూరగాయల మార్కెట్ అందుబాటులోకి రానుందని, గతంలో ఎవరూ కూరగాయల మార్కెట్ ఆధునీకరణ పట్టించుకోలేదని గుర్తు చేశారు. తమ వైసీపీ ప్రభుత్వ హయాంలో త్వరలోనే నిర్మాణం పూర్తవుతుందని, కావున తాము చేసిన అభివృద్ధిని చూసి వైసీపీ ని తిరిగి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



## జిసిసి కమిటీ సభ్యులుగా నరసారెడ్డి,మహేశ్వర్ రెడ్డి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ ఎన్ఆర్ఐ విభాగం గల్ఫ్ కౌన్సిల్ అఫ్ కంట్రీస్ కమిటీ సభ్యులు గా రైల్వే కోడూరు నియోజకవర్గం నగరిపాడుకు చెందిన మూరి వెంకట నరసారెడ్డి ని,వెంకటరెడ్డి పల్లెకు చెందిన నాయని మహేశ్వర్ రెడ్డిలను నియమించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో బాగా పనిచేసిన వారికి వై ఎస్ కుటుంబాన్ని నమ్ముకొన్న వారికి గుర్తింపు వస్తుందనేదానికి మేమే నిదర్శనం అన్నారు. కువైట్ లో మృతి చెందిన కోడూరు ప్రాంత పేద కుటుంబాలకు వారు గతంలో ఆర్థిక సహాయం కూడా అందజేశామని అన్నారు. కరోనా సమయం లో కువైట్ లో మనతెలుగు వారికి చేసిన సేవలకు గత కొన్ని సంవత్సరాలనుండి మన తెలుగు వారికి ఎలాంటి ఇబ్బందులున్న మేమున్నాం అంటూ వారి సమస్యలను బారత రాయబార కార్యాలయం అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిస్కరిస్తూ ఇక మీదట కుడా గల్ఫ్ లో వున్న మన తెలుగు వారికి అండగా ఉంటామని తెలియజేస్తూ మాకు ఈ పదవులు రావడానికి సహకరించిన విజయసాయిరెడ్డి కి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి, కోడూరు ఎమ్ ఎల్ ఏ ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులుకు,యన్ ఆర్ ఐ కన్వీనర్ మేడపాటి వెంకట్‌కు, గల్ఫ్ కన్వీనర్ బిహెచ్ ఇలియాస్‌కు,కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డికి,మమ్ములను ప్రొచ్ఛహించిన స్నేహితులకు కమిటీలో వున్న ప్రతి వక్కరికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. మందుకన్నా రెట్టింపు ఉచ్చహంతో వచ్చే ఎలక్షన్లో మళ్ళీ వైసిపి అధికారంలోకి వచ్చేందుకు, వైయస్ జగన్ మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.





## ఉప్పరపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని ఉప్పరపల్లి వద్ద రోడ్డు ప్రమాదం లో మినీ వ్యాన్ ను బైక్ ఢీకొనడంతో బైక్ మీద ఉన్న ఇరువురుకి గాయాలు తీవ్రంగా అయినాయి. అందుబాటులో 108 అంబులెన్స్ లేని కారణంగా ఆస్పత్రికి తీసుకుని పోవడానికి ఇబ్బందులు ఎదురైనాయి. ఆ దృశ్యాన్ని గమనించిన స్థానికులు గాయపడిన వారిని, హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం డాక్టర్లు తిరుపతికి తీసుకు పొమ్మని చెప్పడంతో అంబులెన్స్ అందుబాటులో లేని కారణంగా, ఈ విషయంలో స్థానికులు చాలా ఆవేదనకు గురి అయ్యారు.ఈ ఘటనపై పూర్తి స్థాయిలో వివరాలు తెలియాల్సి ఉంది.



## అప్పులు ఫుల్ అభివృద్ధి నిల్

**(మొదటి పేజీ తరువాయి)** కాలంలో చంద్రబాబు ప్రభుత్వం చేసిన అదనపు అప్పు ఒకటిన్నర లక్ష కోట్ల రూపాయలు. కాగా 2019 నుండి నేటి వరకు 4 సంవత్సరాల 9 నెలల్లో జగన్ ప్రభుత్వం చేసిన అదనపు అప్పు 8.5 లక్షల కోట్ల రూపాయలు. జగన్ పాలనలో అభివృద్ధి అంకె వేసింది.నిధుల కొరత సాగునీటి ప్రాజెక్టులు ముందుకు సాగలేదు. నిర్వహణకు కూడా నిధులు లేవు పర్యవసానంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది.రాష్ట్రంలో రహదారులు మృత్యుకుహరాలయ్యాయి. జగన్ పాలనలో సంక్షేమం మేడిపండు చందమైంది. ఇచ్చేది గోరంత అయితే లాక్కున్నది కొండంత.అమ్మఒడి చేయూత ఆసరా తదితర పథకాల ద్వారా ప్రభుత్వం ఇస్తున్న సొమ్మును నాన్న బుడ్డి ద్వారా ( మద్యం) ప్రభుత్వం లాక్కుంటోంది. పెట్రోలు డీజిల్ నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. కరెంటు చార్జీలు ఆర్టీసీ చార్జీలు పెరగడం జరిగింది. మట్టి ముంత ఇచ్చి వెండి చెంబు దొంగిలించినట్లు అయింది.వైకాపా పాలన అని తులసి రెడ్డి మండిపడ్డారు. ఈకార్యక్రమంలో జమ్మలమడుగు ఇన్చార్జి సుబ్రహ్మణ్య శర్మ జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మీడియా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కైప జానకి రామకృష్ణ , జమ్మలమడుగు టౌన్ ప్రెసిడెంట్ పదముత్తం రాజేష్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు భూతమాపురం సుబ్బారావ ఎస్సీ సెల్ సంజయ్, బీసీ సెల్ ప్రవీణ్ ,పాముల బ్రహ్మానంద రెడ్డి,వెంకటేష్,దేవదాసు,అమర్, ఎన్ఎస్‌యుఐ డింపు, కళ్యాణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్లపై నిఘా ఏదీ?

**(మొదటి పేజీ తరువాయి)** ఖచ్చితమైన మంచి మినరల్స్ కలిగియున్న మినరల్ వాటర్ ను అందిస్తున్నారా లేదా అని ఆరోపిస్తున్నారు. ఇంతకు సరైన కెమికల్ లు కలుపుతున్నారా లేదా నీటి ట్యాంకులు సరైన సమయానికి క్లీన్ చేస్తున్నారా లేదా అనిపర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పట్టించుకున్న దాఖలాలు ఏమైనా ఉన్నాయా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొన్ని వాటర్ ప్లాంట్లు కలుషిత నీటిని అమ్ముతున్న కూడా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.ముఖ్యంగా కొన్ని ఫిల్టర్ ప్లాంట్ యజమానులు మాత్రమే ఇలా వ్యవహ రిస్తూన్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు మినరల్ వాటర్ ప్లాంట్లను పర్యవేక్షించి వాటిపై నిఘా పెడుతూ ప్లాంట్ వద్ద మంచినీటిని ఉపయోగిస్తున్నారా లేక ఫ్లోరైడ్ వాటర్ ని బాటిల్లో నింపి జేబులు నింపుకుంటున్నారా అన్నదానిపై క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.



## వామ్మో,,, బిల్డప్ బాబాయ్‌లు

**(మొదటి పేజీ తరువాయి) వత్తుతూ నిజమైన కార్యకర్తలను గాని, ఓట్లు ఉన్న నాయకులను గాని అగ్ర నాయకుల వద్దకు రాకుండా అడ్డుకుంటూ తమ బిల్డప్ మాయలతో పార్టీ నాయకులను కూడా మాయ చేస్తూ ఉంటారు. ప్రస్తుతం మళ్లీ ఎన్నికల సీజన్ మొదలవడంతో ఈ బిల్డప్ బాబాయ్ ల జోరు ఉపందుకుంది. అంతా మేమే అన్నట్లు వ్యవహరిస్తూ ఈసారి కూడా అందిన కాడికి దోచుకుని నమ్ముకున్న నాయకులకు సెటగోపం పెట్టేందుకు సిద్ధమయ్యారు.**

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :**బిల్డప్ ఎక్కువ బిజినెస్ తక్కువ అనే సినిమా డైలాగ్ లాగా కొందరు నాయకులకు మాత్రం ఒక్క ఓటు వేయించే సత్తా లేకపోయినా వారు చేసే హంగామా చూస్తే ఎంపీ, ఎమ్మెల్యేలను కూడా మించిపోతుంది. కడప,అన్నమయ్య జిల్లాల్లో అనేక నియోజకవర్గాలలో అన్ని పార్టీలలోను ఈ హడావిడి మొదలైంది. అంతా తామే అన్నట్లు వీళ్ళు చేసే హంగామా అంతా ఇంతా కాదు. పార్టీ నాయకులకు భజన చేయడం, ఆ భజనలో మునిగిపోయిన నాయకుల అలసత్వాన్ని సొమ్ము చేసుకుంటూ నియోజకవర్గ, మండల స్థాయిలో దోచుకు తినడం, ఎన్నికల సమయంలో ఇక్కడి విషయాలన్నీ అవతల వ్యక్తులకు చేరవేసి సొమ్ము చేసుకోవడం, భారీగా ప్రచార ఆర్భాటాలు నిర్వహించి చిత్ర విచిత్ర వేషాలు వేయడం ఈ బిల్డప్ బాబాయ్‌ల పని. ఇలాంటి బిల్డప్ బాబాయ్ లు అవసరానికి నాయకులను వాడుకొని ఇక్కడి పార్టీల సమాచారాన్ని అవతల పార్టీలకు చేర్చవేయడం లో బాగా ప్రాముఖ్యత సంపాదించారు. వీరికి నిజమైన కార్యకర్తల్లో గాని ప్రజల్లో గాని ఎటువంటి విలువ లేకపోయినా కేవలం నాయకులు వద్ద పరపతి ఉందన్న ఒకే ఒక్క కారణంతో అధికారులు కూడా వీరికి పెద్దపీట వేస్తుంటారు. మరి ఈసారి ఎన్నికల్లో పార్టీల్లో కార్యకర్తలను మరచి ఈ బిల్డప్ బాబాయ్లను నమ్ముకుంటే మాత్రం పార్టీలు నట్టేట మునగడం ఖాయమనే మాటలు జోరుగా వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ కార్యాలయాలలో వీరిదే హంగామా,,,**

పార్టీని అడ్డం పెట్టుకొని నాయకులకు భజన చేస్తూ వారి అండదండలతో ప్రభుత్వ కార్యాలయాల వద్ద కొందరు బిల్డప్ బాబాయ్ లు చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదు. ముఖ్యంగా రెవిన్యూ, పోలీస్ శాఖలను నమ్మకం ఈ బిల్డప్ బాబాయ్ లు భారీగానే సెటిల్మెంట్లు చేస్తూ బాగానే వెనకేసుకుంటున్నారని, నిజంగా పార్టీకి పనిచేసిన వారికి మాత్రం మొండి చేయి ఎదురవుతుందని పలు పార్టీల కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం గ్రామాలలో చిచ్చు పెట్టడం, ఆ చిచ్చును ఆర్పేందుకు వీరే మధ్యవర్తిత్వం చేస్తూ ప్రజలను దోచుకు తింటూ అగ్ర నాయకుల అండతో పలువురు క్రింది స్థాయిలో ప్రజలను వేధించుకొని తింటున్నారనీ భారీగా ఆరోపణలు వస్తున్నాయి. రానున్న రెండు నెలల్లో ఎన్నికలు ఉండడంతో బిల్డప్ బాబాయ్ లు క్రింది స్థాయిలో చేసిన ఇబ్బందులకు ఆయా పార్టీలు భారీ మూల్యం చెల్లించుకునే అవకాశం మెండుగా ఉంది.

**అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే తంతు,,,**

కడప,అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే తంతు కనిపిస్తుంది. ఎన్నికల దగ్గర పడడం తో అందిన కాడికి దోచుకోవాలని బిల్డప్ బాబాయ్ లు వేగంగా పావులు కదుపుతున్నారు. అసైన్మెంట్ ని అడ్డం పెట్టుకొని భూదోపిడి చేసేందుకు, తప్పుడు కేసులు పెట్టి వారి వద్ద నుండి భారీగా డబ్బులు వసూలు చేసేందుకు, నాయకుల వద్దకు వెళ్లి తమ బిల్డప్ మాటలతో అందిన కాడికి దోచుకునేందుకు, ఎదుటి పార్టీలకు ఇక్కడ సమాచారాన్ని చేరవేస్తూ పార్టీలోని లుకలుకలు తెలియజేస్తూ భారీగానే సొమ్ము చేసుకుంటూ తమ హవాని కొనసాగిస్తున్నారు. మరి ఇన్ని జరుగుతున్నా పై స్థాయి నాయకులకు తెలియదా అంటే వారికి అన్నీ తెలుసు. కానీ ఓటు వేసే వాళ్ళకంటే ప్రచారం చేసే వాళ్లకే అధిక ప్రాధాన్యత ఇచ్చే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో నాయకులు కూడా బిల్డప్ బాబాయ్ లకే జై కొడుతున్నారు. మరి ఈ బిల్డప్ బాబాయ్ ల దెబ్బకి రాబోయే ఎన్నికల్లో ఎవరు బలవుతారో వేచి చూడాల్సిందే.

## కబ్జాలకు అడ్డా,, ఎల్లాగడ్డ

**(మొదటి పేజీ తరువాయి)** 1079లో 44 ఎకరాలు, 1080లో 13 ఎకరాలు, 1082లో 8 ఎకరాలూ చెరువుతొట్టి కింద ఉంది. 1058, 1066, 1072 తదితర సర్వే నెంబర్లలో నాలుగైదు ఎకరాలు గ్రామనత్తం కింద ఉంది. 1076, 1057 తదితర సర్వే నెంబర్లలో 10 ఎకరాలు గయాలుగా ఉంది. 1060 నుంచి 1078 వరకు అక్కడక్కడా ఎ.డబ్ల్యు.ల్యాండ్, అన్ సెటిల్ ల్యాండ్ కింద నాలుగైదు ఎకరాలు ఉంది. ఇదంతా కబ్జాలు చేసేసి రికార్డులు తారుమారు చేయగా మిగిలిన ఉన్న రికార్డుల ప్రకారమే. ఇంకాస్త లోతుకెళ్లి ఆర్.ఎస్.ఆర్. రికార్డులు ముందేసుకుని చూస్తే ఇంకెన్ని ఎకరాలు బయటపడుతుందో తెలీదు. ఎక్కడెక్కడోళ్లో వచ్చి మా ఊరి చుట్టుపక్కల భూములన్నీ కొట్టేసి తమకు చస్తే ఏసుకోవడానికి కూడా లేకుండా చేశారని ఎల్లాగడ్డ గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ శనివారం రాత్రి కూడా ఆ గ్రామంలో ఒకరు చనిపోతే ఎక్కడ పూడ్చుకోవాలో తెలీక మృతదేహాన్ని ఇంట్లో పెట్టి ఎమ్మార్వో ఆఫీసు వద్దకొచ్చి ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో బోయినపల్లె, ఎల్లాగడ్డ ప్రాంతంలో కబ్జాలపై మరోసారి ప్రజల్లో చర్చ జరుగుతోంది.

**ఈ కలెక్టరైనా కన్నెర్ర చేస్తాడా!**

ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టరుగా అవినీతి రెవెన్యూ అధికారులు, నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి, అటు నుంచి సీఎంఓకు వెళ్లిన ఐఏఎస్ ఆఫీసర్ అభిషిక్త్ కిషోర్ ఇటీవల అన్నమయ్య జిల్లా కలెక్టరుగా వచ్చారు. అన్నమయ్య జిల్లాలో కబ్జాలను పెంచి పోషించడంలో ఎంతదాకా అయినా వెనుకాడకుండా సపోర్ట్ చేసిన గత కలెక్టర్ గిరీషా ఏదోక కారణంతో సస్పెండైపోవడం, సీఎం ప్రత్యేక దృష్టి సారించి డేర్ అండ్ డ్యాషింగ్ ఆఫీసరు గా పేరు తెచ్చుకున్న అభిషిక్త్ కిషోరును సీఎం కార్యాలయం నుంచి కలెక్టరుగా పంపడంతో కబ్జాకోరుల బాధితులకు కాస్త ఊరట లభించింది. ఈ పరిస్థితుల్లో బోయినపల్లె ప్రాంతంలో భోగస్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, బోగస్ అలినేషన్లు, ఇతర కబ్జాలపై దృష్టి సారించి అన్నమయ్య జిల్లా కలెక్టరు గా అన్నమయ్య పుట్టి పెరిగిన ప్రాంతానికి న్యాయం చేయాలని రాజంపేట మండల ప్రజలు కోరుతున్నారు.

# విద్యాశాఖ కార్యాలయంలో కనిపించని సమాచార హక్కు చట్టం బోర్డు

**చిట్వేలు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల విద్యాశాఖ కార్యాలయం బావి భారత పౌరులకు విద్యాబుద్ధులు నేర్పే గురువులు ఉండే కార్యాలయము అంతటి గొప్ప లక్ష్యాలతో ఏర్పాటు కాబడిన ఈ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం గురించి అక్కడ పనిచేసే సిబ్బందికి తెలియక పోవడం బాధాకరమని కచ్చితంగా ప్రతి కార్యాలయము ముందు భాగములో సమాచార హక్కు చట్టం బోర్డు ఉండాలని నిబంధన వారికి తెలిసినా కూడా దాని పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది పత్రికలలో వార్తలు వస్తున్నప్పటికీ ఇంతవరకు ఆఫీసు ముందు బాగానే బోర్డు ఏర్పాటు చేయకపోవడం అక్కడికి వచ్చిన వ్యక్తులు ఎవరికి సమాచార హక్కు చట్టం ద్వారా కోరాలు తెలియక ఇబ్బంది పడుతున్నారు వెంటనే సంబంధిత విద్యాశాఖ అధికారులు ఆ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేస్తారని చెయ్యాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు అలాగే మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయంలోనూ సచివాలయంలోనూ బోర్డులు లేకపోవడంతో చిట్వేలి మానవ హక్కుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది తెలియజేసింది ఇప్పటికైనా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆఫీసు ముందు భాగంగా సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయాలని మానవ హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి అంబారపు రాము ఉపఅధ్యక్షుడు మోచర్ల జనార్ధన్ డిమాండ్ చేశారు.



# రాప్తాడుకు భారీగా తరలివెళ్లిన వైసీపీ నాయకులు

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే సిద్ధం బహిరంగ సభకు నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీ నుండి భారీగా జన సమీకరణతో వాహనాలలో భారీ ఎత్తున వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు సైతం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నుండి వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ముఖ్యమంత్రి బహిరంగ సభకు తరలి వచ్చినట్లు తెలిపారు.




# బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకి గ్యారెంటి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్** స్థానిక పురపాలక పరిధిలో 10 వ వార్డు లో ఆదివారం సుబ్బిరెడ్డి కొట్టాల చౌడమ్మ దేవాలయం గుడి,శ్రీరాములపేట వీధీ మీదుగా కాన్పుల ఆసుపత్రి గాంధీ రోడ్ తదితర ప్రాంతలలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ టిడిపి రాష్ట్ర నాయకుడు సీఎం సురేష్ నాయుడు కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియర్, ఈవి సుధాకర్ రెడ్డి, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు,ఖలీల్ భాషా టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైభవంగా సీతా రాముల కళ్యాణం

నందలూరు, మేజర్ న్యూస్: మండలంలోని ఆడపూరు దిగువ హరిజనవాడ నందు జడ్పిటిసి గడికోట ఉషారాణి, వెంకటసుబ్బారెడ్డి దంపతులు పది లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని గడికోట ఉషారాణి, వెంకట సుబ్బారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నరసారెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, రామచంద్రారెడ్డి, యానాదిరెడ్డి, రమణ, నరసింహులు, రమణయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలకు నిలయం సబ్ రిజిస్టార్ కార్యాలయం



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ సమస్యలకు నిలయమని సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో పనిచేస్తున్న సిబ్బందికి కొత్తగా వచ్చిన సాఫ్ట్వేర్ 2.0పై పూర్తిస్థాయి అవగాహన లేక ఓవ్యక్తిపై ఆధారపడి రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నా యని ప్రజల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లు తిరిగి డాక్యుమెంట్లు వారికి ఇవ్వడానికి రిజిస్ట్రేషన్ ఆఫీసులో నెలల తరబడి ఉన్నాయని ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఎవరికి సంబంధించిన డాక్యుమెంట్స్ కు పూర్తిగా కాలిపోయాయో అర్థంకాని పరిస్థితి తమ డాక్యుమెంట్లు ఉన్నాయో లేదోనని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్లు ఈరోజు మొబైల్ ఫోన్ ఇంటర్నెట్ కనెక్ట్ చేసుకొని మొత్తంమీద రిజిస్ట్రేషన్ అయితే ప్రారంభ మైంది కానీ అక్కడ జరిగేటువంటి ప్రాసెస్ చాలా నిదానంగా ఉండడం వలన రిజిస్ట్రేషన్ లో ఆలస్యం అవుతున్నాయని విశ్వసనీయ సమాచారము ఏపీ స్కాన్ చిట్వేల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో లేకపోవడం సమస్యగా తయారైం దని ప్రభుత్వం జిల్లా ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చిట్వేల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఏపీ స్కాన్ అమర్చవలసిందిగా సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు.వ్యవసాయ భూము లకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆలస్యం అవుతున్న మాట వాస్తవమని అది సాంకేతిక సమస్య అని రిజిస్ట్రేషన్ సంబంధించిన పత్రాలను స్కానింగ్ అవడం తరువాత డిజిటల్ సిగ్నేచర్ కావడం వరకు జరుగుతూ ఉన్నా కూడా తరువాత సంబంధిం చినటువంటి ప్రాసెస్ ఇబ్బందిగా ఉందని ఆవిషయాన్ని ఉన్నతాధి కారులకు రిజిస్ట్రేషన్ ఆఫీస్ సిబ్బంది సమాచారం కూడా ఇవ్వడం జరిగింది .కాబట్టి ప్రజలకు సమస్య ఆత్మకంగా తయారైన సాంకేతిక సమస్యలను ఉన్నత అధికారులు పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చిట్వేలు లో కొన్ని మండల కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డులు లేకపోవడం రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఉన్నప్పటికీ ఎక్కడో ఒకమూలన సమాచార హక్కుచట్టం బోర్డు ఏర్పాటు చేయడం ఆ సంబంధించిన వివరాలు ప్రజలకి కనపడకపోవడం జరుగుతున్నదనీ ప్రజలు అనుకుంటున్నారు. ఆఫీసు ముందు బాగా నాసమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. అలాగే మూడు మండలాలకు సంబంధించిన ప్రజలు చిట్వేలికి రావడం రిజిస్ట్రేషన్లు జరగకపోవడం వారు నిరాశగా వెనుతిరగడం జరుగుతుంది. సబ్ రిజిస్టర్ ను రిజిస్ట్రేషన్ సంబంధించి వివరణ అడగగా ఈరోజే రిజిస్ట్రేషన్లు ప్రారంభించామని ఏపీస్కాన్ రిజిస్టర్ ఆఫీస్‌లో అందుబాటులో లేకపోవడం వల్ల రిజిస్ట్రేషన్ ఆలస్యం అవుతున్నాయని త్వరలో పూర్తిస్థాయిలో రిజిస్ట్రేషన్ లో ప్రక్రియ ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలియజేశారు

# నేటి ఓటమిని రేపటి విజయానికి నాందిగా భావించాలి

**-తల్లిదండ్రుల కష్టాలు మరియు పేదరికం నుంచి పుట్టేదే లక్ష్యం.**

**-జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి..**



**వల్లూరు మేజర్ న్యూస్:**ఆదివారం వల్లూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం ను జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి మరియు జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి విజయలక్ష్మి సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన మోటివేషనల్ క్లాసెస్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నేటి ఓటమిని రేపటి విజయానికి నాందిగా భావించి సమాజంలో ఎదురయ్యే సమస్యలను అవమానాలను పాజిటివ్ దృక్పథంతో ఎదుర్కొని ఉన్నత లక్ష్యం తోటి లక్ష సాధన కోసం కృషి చేసినప్పుడు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని అందుకు ప్రతి విద్యార్థి ఒక నిర్దేశిత లక్ష్యం పెట్టుకుని లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాల కోసం ఆత్మవిశ్వాసం తోటి మరియు క్రమశిక్షణ పట్టుదల మరియు కృషి తపన ఉంటే సాధించలేనిది ఏది లేదని సాధించడానికి కావలసిన వ్యక్తిత్వాన్ని మనస్తత్వాన్ని పెంపొందించు కోవాలని మరి ముఖ్యంగా తల్లిదండ్రులు ఎదుర్కొనే పేదరికం మరియు కష్టాలను గుర్తుచేసుకొని ఉన్నత స్థానం కోసం ప్రయత్నం చేయాలన్నారు అదేవిధంగా ప్రతి విద్యార్థి పేదరికంలో పుట్టడం తప్పు కాదని పేదరికంతో చనిపోవడం తప్పని మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంటుందని అందుకు ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థానం కోసం ప్రయత్నం చేయాలని విద్యార్థులు ఉద్దేశించి పిలుపునిచ్చారు అదేవిధంగా నిజజీవితంలో చదువుతోపాటు సంస్కారం మరియు జ్ఞానంతో పాటు లోకజ్ఞానం మరియు ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలని తద్వారా మంచి నైతిక విలువలు పెంపొందించుకొని ఆదర్శమైన భావితర పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ అమ్మాయిలు భవిష్యత్తులో ఉన్నత శిఖలు చేరుకోవడానికి చదువు సంస్కారం ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి విద్యార్థి చదువుకొని భవిష్యత్తులో మహిళా సాధికారత సాధించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు నసీం మునిషా, ఉపాధ్యాయులు లక్ష్మీదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన జెండా ఆవిష్కరణ

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గం బి కొత్తకోట మండలం గుమ్మసముద్రం గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ స్థానిక జనసేన నాయకులు వెంకీ, మనోహర్ అద్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుహాసి సుబ్రహ్మణ్యం విచ్చేశారు. అనంతరం పోతుల సాయినాథ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు పడుతున్న సమస్యలు గురించి అధిస్థానం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం చేస్తాం అన్నారు.త్వరలో నియోజకవర్గంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మరియు పిఏసి చైర్మన్ నాదెళ్ల మనోహర్ పర్యటించే లాగా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో జనేసేన జండాలు ఎగరవేస్తామన్నారు.ఏ ఒక్కరికి కష్టం వచ్చినా మేము ముందు ఉంటాము అన్నారు.గత టీడీపీ ప్రభుత్వ హయాంలో యువత క్రీడా రంగంలో ముందుకు సాగాలనే ముఖ్య ఉద్దేశంతో అప్పటి ముఖయమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని హార్సిలీ హిల్స్ లో 3.70 ఎకరాల స్థలాన్ని కేటయించారు.కోటి ఇరవై లక్షలతో ప్రహరీ గోడను కూడా నిర్మించారు.ఈ స్థలాన్ని ఏదో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన దేశ నాయకులు సినిమా లాగా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా సినిమా తీసి తన ఇమేజ్ ను పెంచడని కారణం తో రెండు ఎకరాల స్థలాన్ని డైరెక్టర్ మహి రాఘువ కి కేటయించడం దుర్మార్గమైన చర్య అంటూ ఎటువంటి పరిస్థితుల్లోనూ ఇక్కడ స్థలాన్ని కేటాయిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని దీనికోసం న్యాయపోరాటకైన సిద్ధమని అన్నారు.ఈ కార్యక్రమానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమం రాయచోటి రామ శ్రీనివాస్, జిల్లా జాంట్ సెక్రెటరీ షాకీర్ బాషా, నియోజకవర్గంలో మండల అధ్యక్షులు శంకర, దామోదర్,ప్రకాష్ రెడ్డి, రెడ్డెప్ప, ఉపాధ్యక్షులు మురళి,హస్రాఫ్ ధన ,ప్రధాన కార్యదర్శి దేవేంద్ర మరియు పవన్ రెడ్డి మరియు జనసైనికులు, పాల్గొన్నారు.



## వైభవంగా వేణు గోపాలకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ట



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక గండిరోడ్డులో నూతనంగా నిర్మించిన వేణు గోపాలకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం ప్రాతఃకాల పూజలు, దీక్షా హెూమాలు అనంతరం ప్రాణప్రతిష్ట, ధ్వజ శిఖర పూర్ణాహుతి తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు సుధాకర్ శర్మ నేతృత్వంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం, కుంకుమార్చనలు చేశారు. అలాగే ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## లింగాల మండలం నుంచి వెళ్లిన సిద్ధం సభకు వైసిపి నాయకులు




**లింగాల మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడు సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సిద్ధం సభకు లింగాల మండలం లోని ప్రతి గ్రామం నుంచి సిద్ధానికి మేము సిద్ధం అంటూ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,భారీగా తరలి వెళ్లారు. లింగాల మండలం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సభకు జనవాహినీ మధ్య సిద్ధం సభకు తమ వంతు గా వేల సంఖ్యలో లింగాల మండలం నుంచి హాజరు అయ్యం అని అన్నారు.మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీ ముఖ్య మంత్రి ని చేసుకుంటాం అని వారు తెలిపారు.అంతే కాకుండా 175 కి 175 సీట్లు జగన్ మోహన్ రెడ్డి కీ వస్తాయని అన్నారు.అంతే కాకుండా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ని వరుస గా మూడో సారి అఖండ మెజారిటీతో మళ్ళీ పార్లమెంట్ కి పంపించి హ్యాట్రిక్ విజయం సాధిస్తాం అన్నారు. ఈ సిద్ధం సభకు హాజరు అయిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపిన లింగాల మండల వైఎస్ఆర్సిపి నాయకులు.

## సిద్ధం సభకు భారీగా తరలిన వైసీపీ శ్రేణులు



**దువ్వూరు, మేజర్ న్యూస్:**అనంతపురం జిల్లా రాప్తాడు లో ఆదివారం జరిగిన సీఎం జగన్ మోహన్ రెడ్డి సిద్ధం సభకు దువ్వూరు మండలం నుంచి నుండి వైసీపీ శ్రేణులు భారీగా శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్ళారు. రాయలసీమ లోని 49 నియోజకవర్గాలకు సంబంధించి జరిగే ఈ సభలో మైదుకూరు నియోజకవర్గం నుండి కూడా బస్సులు ప్రవేట్ వాహనాలలో తరలివెళ్ళారు. ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా జన సమీకరణ చేసి సిద్ధం సభకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## కత్తి మంజు ఆధ్వర్యంలో సిద్ధం సభకు హాజరైన వైసిపి కార్యకర్తలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా,రాప్తాడులో ఆదివారం జరిగిన సిద్ధం భారీ బహిరంగ సభకు రామాచార్లపల్లె చెందిన యువ నాయకులు కత్తి మంజు,కత్తి గణేష్ ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా కత్తి మంచు మాట్లాడుతూ సీఎం జగన్ పిలుపు మేరకు ఎంపీ మిథున్ రెడ్డి,మంత్రి రామచంద్రారెడ్డి మరియు మన నియోజకవర్గ ఇంఛార్జి నిసార్ అహ్మద్ ఆదేశాలు మేరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగిందన్నారు.రాప్తాడు సిద్ధం బహిరంగ సభకు జనం ప్రభంజనంలో తరలివచ్చారన్నారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రసంగం ఎంతో అద్భుతంగా ఉందన్నారు.ఈ సభ దిగ్విజయం కావడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు దిగులు పట్టుకుందన్నారు.మరోసారి రాయలసీమ జిల్లాల్లో వైఎస్ఆర్సిపి క్లీన్ స్వీప్ సాధిస్తుందని ఆయన వెల్లడించారు.గతంలో ఇటువంటి భారీ బహిరంగ సభను తాను ఎప్పుడూ చూడలేదని,ఈ సభకు తరలివచ్చిన వైసిపి,నాయకులు,కార్యకర్తలు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.



## బిసిలంటే బ్రిలియంట్ క్యాస్ట్

### -బిసిలకు ఎమ్మెల్యే టికెట్ ఏపార్టీ కేటాయించినా బిసిలు గెలిపించుకోవాలి

### - బిసిల ఆత్మగౌరవ సభలో వక్తలు




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** బిసి లంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని, బ్రిలియంట్ క్యాస్ట్ అని బిసి నాయకులు శ్రీనివాసులు గౌడ్ తెలిపారు. ఆదివారం స్థానిక టిటిడి కళ్యాణమండపంలో బిసి ఆత్మ గౌరవ సభను బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ బిసి లంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని బ్రిలియంట్, బిగెస్ట్ క్యాస్ట్ అని వివరించారు. బిసి కులాల వారంతా ఒక్కో రంగంలో నిష్ణాతులని తెలిపారు. భావితరాల కోసం బిసి లకు రాజ్యాధికారంలో వాటా కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఏ పార్టీ బిసిలకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఆ పార్టీకి మద్దతు తెలపాలని, ఏ పార్టీ ఇవ్వని పక్షంలో బిసిలు స్వతంత్ర అభ్యర్థిగా అయినా పోటీ చేయాలని తెలిపారు. బిసిల కోసం పార్టీని సైతం ఏర్పాటుచేసేందుకు సిద్దమని, బిసివ్యక్తిని సీఎంగా చూడాలన్నదే తమ ఆశయమన్నారు. మిగిలిన వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ప్రొద్దుటూరు లో బిసి ఎమ్మెల్యే లేరని, బిసి లను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నారన్నారన్నారు. జాతీయ, ప్రాంతీయ పార్టీలు బిసి లకు టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బిసిలపై దాడులు చేసిన వారికి టికెట్ ఇస్తే బిసి లంతా ముక్తకంఠంతో తిరస్కరించాలన్నారు. బిసిల నుండి ఎవరు ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేసిన సహకరిస్తామన్నారు. బిసిలు పార్టీలు టికెట్ కేటాయించాలని కోరకుండా స్వయంగా పోటీ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బిసిలు కులవృత్తిని నమ్ముకొన్న వారని, బిసిలు సంఘటితమై చట్ట సభల్లో ప్రాతినిధ్యం కోసం పోరాడాలని వివరించారు. యువకులు ఎవరికి ఓటేస్తే మంచిదో ఆలోచించి అందరిని చైతన్యవంతులను చేయాలన్నారు. బిసిల ఓట్లు బిసిల కే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, బిసి నాయకులు ప్రొఫెసర్ వెంకటేశ్, గొర్రె శ్రీనివాసులు, చల్లా రాజగోపాల్ యాదవ్, చెన్నా సరళాదేవి, శ్యామ్ కురవ, లింగమూర్తి, శంకరరావు, మాదాసు మురళీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు పెద్ద పీటవేసింది తెలుగుదేశం పార్టీనే

### - టిడిపి రాష్ట్రప్రధాన కార్యదర్శి బత్యాల



రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపుమేరకు ఆదివారం నాడు రాజంపేట మండలంలోని బీసీ కుటుంబసభ్యులతో రాజంపేట పట్టణంలోని న్యూ ఆంధ్ర కళ్యాణ మండపం నందు జయహెూ బీసీ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.లిలిఈ సందర్బంగా టీడీపీ బీసీ నాయకులు, ప్రజలను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బత్యాల మాట్లాడుతూ బీసీ ప్రజలు శ్రమజీవులని, చారిత్రకంగా గాని, వారసత్వపరంగా గాని ఆర్థిక వనరులు లేక కుల వ్యవస్థ వల్ల వారు అణచివేయబడ్డారని అన్నారు.లిప్రజల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే స్ఫూర్తితో తమతోనే ప్రగతి సాధ్యమని నమ్మి బీసీల ఎదుగుదలే పార్టీ భావజాలంగా నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందని తెలిపారు.భవిష్యత్తుకు గ్యారేజీలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా "బీసీలకు రక్షణ చట్టం" తెచ్చి వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ నిశ్చయించుకుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలను అన్ని విధాలుగా అణచివేతకు గురి చేశారని ఆరోపించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో గత 25 ఏళ్లుగా 34 శాతంగా ఉన్న బీసీల రిజర్వేషన్ ను 24 శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు బీసీలకు రద్దు చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో 75 మందికి పైగా బీసీ నాయకులు హత్య చేయబడ్డారని, 2540 మంది దాడులకు గురయ్యారని, 26,000 మంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు.70 వేలకు పైగా బిసి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదని, 13 బీసీ భవనాలకు కూల్చివేతకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ముందుగా బత్యాల నారా లోకేష్ బాబు యువగలం ప్రారంభించిన రోజులు ఆకస్మికంగా నందమూరి తారకరత్న చనిపోవడం చాలా బాధాకరం ఆయన చనిపోయి ఈరోజుటికీ ఒక్క సంవత్సరం పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనమందరం ఐదు నిమిషాల పాటు మౌనం పాటించి ఆ సర్వేశ్వరుని ప్రార్థించారు.లిఈ సమావేశానికి బీసీ సెల్ రాష్ట్ర కమిటీ నుంచి హాజరైన వారిని బత్యాల తో పాటు తెలుగు యువత అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గగ్గుటూరి హుమయున్ శాలువాలు వేసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు పిల్లింగారి సురేంద్ర యాదవ్, అసెంబ్లీ అధ్యక్షుడు మీనిగ వెంకటరమణ, బీసీ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం నాగరాజు యాదవ్, తాటి సుబ్బరాయుడు, అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, బీసీ సెల్ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఇడిమడకల కుమార్, మాజీ కౌన్సిలర్ ముమ్మడి చిన్నయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, రాజంపేట పట్టణ పార్టీ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పార్లమెంట్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ తరిగోపుల లక్ష్మీనారాయణ, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె.ఆర్ అనసూయ దేవి, కార్యనిర్వాహక కార్యదర్శి బోగా సుజాత, ఎంపీటీసీ కాథర్ బి, మండల ప్రధాన కార్యదర్శి చెప్పలి కేశవ, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రాంనగర్ నరసింహ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మందా శ్రీనివాసులు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మన్నూరు పీరు సాహెబ్, ప్రధాన కార్యదర్శికరీం, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు ఇంకా ఆ మండలం లోని బిసి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే సాధ్యం మహిళా సాధికారత

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** మహిళా సాధికారత కాంగ్రెస్ తోనే సాధ్యమని, అందుకు మహిళలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లెలో వివిధ మహిళా విభాగ పదవుల నియామక పత్రాలు ఆయన అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మహిళల రాజకీయ, సాంఘిక, ఆర్థిక సాధికారత కోసం కాంగ్రెస్ ఎంతో చేసిందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం డ్వాక్రా పథకాన్ని, పావలావడ్డీ, సున్నావడ్డీ, స్త్రీనిధి పథకాలను ప్రవేశపెట్టి మహిళలను మహారాణులుగా చేసిందన్నారు. అలాగే గర్భిణీ, బాలింతలు, బాలబాలికల్లో పౌష్టికాహార లోపం నివారణ కోసం 1975లోనే అంగన్వాడీ వ్యవస్థను ప్రారంభించిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ద్వారా లక్షలాది మంది మహిళలు సర్పంచులు, ఛైర్మన్లు, మేయర్లు కాగలిగారన్నారు. బాలికల బంగారు భవిష్యత్తు కోసం బంగారుతల్లి పథకాన్ని, గృహిణుల కోసం అమ్మహస్తం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేశాయన్నారు. దురదృష్టవశాత్తు జగన్ ప్రభుత్వం బంగారుతల్లి, అమ్మహస్తం పథకాలను రద్దు చేసిందన్నారు. డ్వాక్రా సంఘాలకు సున్నావడ్డీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు తగ్గించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బంగారుతల్లి, అమ్మహస్తం పథకాలను పునరుద్ధరించడమే కాకుండా రూ.500లకు వంటగ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తుందన్నారు. అంతేకాకుండా జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.



## వైసిపి నుండి టిడిపిలోకి పలు కుటుంబాలు



**కడప మేజర్‌న్యూస్ :** కడప నగర శివారులోని బకరాపేట వద్ద ఉన్న విశ్వనాధపురం లో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి ఊటుకూరు మాజీ సర్పంచ్ పొనోలు సుబ్బిరెడ్డి అతని అనుచరులు రాంప్రసాద్ రెడ్డి, ఆధ్వర్యంలో సుమారు 60 కుటుంబాలు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పుత్త నరసింహారెడ్డి సమక్షంలో ఆదివారం పార్టీ కండువా కప్పుకున్నారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను చూసి తట్టుకోలేక తెలుగుదేశం పార్టీలో చేరుతున్న మన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమాల ముసుగులో ప్రజలను దోచేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో సుబ్బిరెడ్డి అనుచరులు కమలాపురం యువ నాయకులు పుత్త లక్ష్మీరెడ్డి, పుత్త చైతన్య రెడ్డి ,డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి ,కంకర మిషన్ సుబ్బారెడ్డి ,సూర్య స్కూల్ సుబ్బారెడ్డి ,పొనోలు శివరామిరెడ్డి, పొనోలు సుమిత్రారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డు నుంచి టిడిపిలో చేరిన 500 కుటుంబాలు

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్‌లో టిడిపిలో చేరిన వారు బుడిగి రామ సుబ్బారెడ్డి, రమణ రామకృష్ణ, విలియం, రాజేష్ తో పాటు 500 కుటుంబాలు టిడిపిలో చేరిక మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డిల చేతుల మీదుగా వారందరికీ టిడిపి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కే.ప్రసాద్, గుర్రంపాటి వెంగల్రెడ్డి, మిత్తి కాల వెంకట రమణ, సింగంపల్లి శివయ్య, మస్తాన్ బాబు, సింగ సాని విజయ్ కుమార్, బొడ్డు శ్రీను,బసవి శ్రీనివాసులు , షేక్ మహబూబ్ బాషా, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి నిమ్మకాయల గోపాల్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు



## కాలువ పనులలో ఉపాధి కూలీలు..



పెద్దరు కాలువ పనులలో వందలాదిగా ఉపాధి కూలీలు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల పరిధిలోని పెద్దేరు ప్రాజెక్టు కాలువలు గత కొంతకాలంగా శుభ్రం చేయకపోవడంతో కంపచెట్లతో అటవీ ప్రాంతాన్ని తలపించి ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు సాగునీరు అందలేదు. ఈ విషయమై ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి స్పందించి ప్రాజెక్ట్ కుడి ఎడమ కాలువల శుభ్రం చేయడానికి ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు పెద్దేరు ప్రాజెక్టు రెండు కాలువలు శుభ్రం చేయడానికి ఉపాధి హామీ ఎపిడి మధుబాబు ఆదేశాలతో ఏపీఓ అంజనప్ప సూచనలతో ఇంజనీర్ రామన్న సారథంలో వందలాది మంది కూలీలు రెండు కాలువలను దాదాపు పూర్తి చేశారు. ఇందులో భాగంగా పెద్దేరు ప్రాజెక్టు లోని సాగునీరు విడుదలై కొటాల, జుంజుర పెంట, ఆర్ఎన్ తాండ, గోపి దిన్నె పంచాయితీలలో రైతులు రబీ సాగు లో నిమగ్నమయ్యారు. సాగునీరు విడుదలకు సహకరించిన ఎమ్మెల్యే తో పాటు ఉపాధి హామీ అధికారులకు ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్షేమానికి అర్థం వైసిపి ప్రభుత్వం

### మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్ధం సభకు తరలిన వైకాపా శ్రేణులు



**పులివెందుల మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా రాప్తాడులో తలపెట్టిన సిద్ధం సమావేశానికి ఆదివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయా అవార్డు పరిధిలోని కౌన్సిలర్ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వైకాపా నేతలు అభిమానులు తరలి వెళ్లారు. పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి లు స్థానిక కౌన్సిలర్లతో కలిసి సిద్ధం సభ విజయవంతానికి అనేక ప్రణాళికలు రూపొందించి వాటిని పక్కాగా అమలు పరుస్తూ స్థానిక కౌన్సిలర్లతో కలిసి పెద్ద ఎత్తున వైకాపా శ్రేణులు మరియు ప్రజలను సమాయత్తం చేసి ఆదివారం ఉదయం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు వాటిలో భాగంగా పులివెందుల మున్సి పాలిటీ పరిధిలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ కిషోర్, 26 వార్డు కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న, 22వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి, 14వ వార్డు కౌన్సిలర్ విజయకుమార్ నాయుడు, 28వ వార్డు కౌన్సిలర్ గుల్జార్ బేగం ఆధ్వర్యంలో సిద్ధం కాగా మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమానికి అర్థం వైసిపి ప్రభుత్వం అని ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీని తిరిగి వైసిపికి అందించాలని, ఎంతమంది కలిసి కుయుక్తులు పన్నిన ప్రజల్లో ముఖ్యమంత్రి పట్ల ఉన్న విశ్వాసాన్ని దూరం చేయలేరని ప్రజా విశ్వాసాన్ని పొందడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైకాపా శ్రేణులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 30వ వార్డులో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** స్థానిక మునిసిపాలిటీ 30 వార్డ్ వరలక్ష్మిఅపార్ట్మెంట్ నాగేంద్రనగర్ ఆదివారం సాయంత్రం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ిడిపి ఇంచార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఇంటి ఇంటి కి వెళ్లి ప్రజలకు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీతారాం రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, కొరతాల వెంకటసుబ్బారెడ్డి, భోగాల మునీశ్వర్ రెడ్డి, 39 పాణ్యం సుబ్బరాయుడు, వెలవలి పద్మనాభరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్ , ప్రొద్దుటూరు రూలర్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య,ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డి,ఆర్కుట వేముల గడ్డం సత్యం రెడ్డి, టియన్‌టియుసి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు , పొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, ద్వారకానగర్ కిట్టు, అంగడి శ్రీనివాసులరెడ్డి,ప్రొద్దుటూరుపట్టణవాణిజ్యవిభాగ అధ్యక్షుడు మిట్ట బాలచరణ్ కుమార్, నంగునూరు పల్లె రామకృష్ణ, ఆచార్ల కాలనీ వీర ప్రతాపరెడ్డి, బండారు గురప్ప,చౌటపల్లి శివ నర్సింహులు,33 వార్డ్ ఉస్మాన్ , టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కదం తొక్కిన హిందూ సోదరులు



- అయోధ్య బాట పట్టిన రామ భక్తులు - మార్మోగిన రామ నామ కీర్తనలు
- ఉమ్మడి జిల్లా నుండి వందలాది భక్తుల అయోధ్య యాత్ర
- ఎర్రగుంట్ల నుండి ప్రత్యేక రైలులో అయోధ్య ప్రయాణం

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా నుండి అయోధ్య రాముని భక్త బృందం కదం తొక్కారు. వందలాది మంది భక్తులు ఆదివారం సాయంత్రం ఉమ్మడి జిల్లా నుండి ప్రత్యేక రైలులో ఎర్రగుంట్ల నుండి అయోధ్య కు పయనమయ్యారు. అయోధ్యకు వెళ్లే వ్యక్తుల కోసం విజయవాడ నుండి అయోధ్యకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించడంతో ఉమ్మడి జిల్లాకు సంబంధించి రామభక్తులు ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ నందు అయోధ్యకు పయనమయ్యారు. ఈ సందర్భంగా ప్రతి భక్తునికి రానుపోను రైలు సౌకర్యం, భోజనం, అయోధ్యలో వసతి సౌకర్యం కల్పించారు. అందుకోసం రైల్వే స్టేషన్ నందు ప్రతి భక్తునికి ప్రత్యేక పాసులను జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ భక్తులు మాట్లాడుతూ అయోధ్యలో రామయ్య దర్శనానికి వెళ్లడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ అవకాశాన్ని కల్పించిన నిర్వాహకులకు, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, రామయ్య కృపతో దేశం సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నామని,హైందవ ధర్మాన్ని కాపాడుతూ,ప్రతిహిందువుఅయోధ్యరాన్ని దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామనివారుతెలియజేశారు. అయోధ్య రాముని కి ప్రాణ ప్రతిష్ట సమయం నుండి నేటి వరకు ప్రతిగ్రామానశ్రీరామనామస్మరణలు మారు మోగుతున్నాయని,ప్రతి హిందువు అయోధ్యదర్శ నాన్ని చేసుకునిబాలరామనికృపాకటాక్షతో సుభి క్షంగా ఉండాలనిఆకాంక్షిస్తున్నట్లువారు తెలియజేశారు.

## జగనన్న సిద్ధం సభకు తాము సైతం అంటూ కదిలిన ప్రొద్దుటూరు వైసీపీ నాయకులు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాయలసీమ పరిధిలోని 49 నియోజకవర్గాలకు సంబంధించి ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో జరుగుతున్న సిద్ధం సభకు ప్రొద్దుటూరు నుండి వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తాము సైతం సిద్దం అంటూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 5000 మంది వివిధ రకాల వాహనాలలో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమం, అభివృద్ధి చూసి తాము పిలిచిన వెంటనే నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు తరలి రావడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే జగన్ ఆశయం

### అనంతపురం సిద్ధం బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

### మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలి- అన్ని వర్గాలకు సముచిత స్థానం



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే సిఎం జగన్ ఆశయమని జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ లు పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం, రాప్తాడు సిద్ధం బహిరంగ సభకు వేంపల్లె మండల వ్యాప్తంగా భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీ నేతలు, శ్రేణులు, కార్యకర్తలు దాదాపు 50 బస్సులు, 50 పైన వాహనాల ద్వారా తరలివెళ్లారు. గడిచిన ఈ ఐదేళ్ల వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజల్లో సుఖసంతోషాలు వెల్లువెత్తాయన్నారు. ముఖ్యంగా పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. సిఎం జగన్ ఒకవైపురాష్ట్రాన్నిఅభివృద్ధిపథంలో నడిపిస్తూ.. మరోవైపు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించారన్నారు. గడిచిన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని సిఎం జగన్ అమలు చేశారన్నారు. అలాగే మేనిఫెస్టోలో చెప్పని అనేక హామీలను కూడా అమలు చేసిన ఘనత సిఎం జగన్ దేనన్నారు. మాజీ సీఎం చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయకపోవడంతో ప్రజలు విస్మరించారని.. సిఎం జగన్ ను స్వాగతించారని, ఇది గత ఎన్నికల్లో ప్రజలు అందించిన విజయమన్నారు. అదేతరహారానున్నఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించి, మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగాలబ్ధిదారునివద్దకే పాలన అందిస్తూ.. ప్రజాభ్యున్నతికి కృషి చేసిన ఘనత సిఎం జగన్ దే అని ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం, ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు.

## శేష వాహనంపై వెంకటరమణుడు



చిన్న శేష వాహనంపై స్వామివారు

**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర స్వామి చిన్న శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం పులివెందుల పట్టణంలోని శ్రీ పద్మావతివెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయప్రధాన అర్చకులు వరదరాజ స్వామిఆధ్వర్యంలో స్వామి వారికి ఆదివారంప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరంస్వామివారిఉత్సవ విగ్రహాలను శేష వాహనంపై ఉంచి బ్రహ్మోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోవింద నామ స్మరణతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని హంస వాహనంలో గ్రామోత్సవం నిర్వహించారు.



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లోని పోరుమామిళ్ల పట్టణంలోని ఎంపీటీసీ కలువకూరి రమణ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో 9 రోజులు హెూరాహెూరి పోటీలు జరిగాయి. నియోజకవర్గం లోనుండి అన్నీ ప్రాంతాల నుండి 32 జట్లు పాల్గొన్నాయి. నేడు ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన జట్లకు ప్రైజ్ మనీ ట్రోఫిలను బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు రేతేష్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ లీగ్‌లో ఆడిన బద్వేల్ జట్టు విజేతగా నిలిచి ట్రోఫీ 50016/- రన్నర్‌గా పోరుమామిళ్ల ఆర్గనైజ్ జట్టుకు ట్రోఫీ 30016/- , మూడవ బహుమతి ట్రోఫీ 15016/, పోరుమామిళ్ల టీమ్ కు అందజేశారు.అంతే కాకుండా మ్యాన్ ఆఫ్ ద సిరీస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందించి ప్రతిభ గల ప్రతి ఒక్కరిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల టీడీపీ అధ్యక్షుడు బైరవ ప్రసాద్, కార్యకర్తలు,ఆటగాళ్లు పాల్గొన్నారు

## ధ్యానం చేయండి..మంచి ఆరోగ్యాన్ని పొందండి

### మీడియా సమావేశంలో రాచ వీడు పిరమిడ్ స్పిరుచువల్ సొసైటీ అధ్యక్షుడు సతీష్ కుమార్

**అన్నమయ్య మేజర్‌న్యూస్ :** ధ్యానం చేసి మంచి ఆరోగ్యాన్ని పొందాలని రాయచోటిలోని రాచవీడు పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ అధ్యక్షుడు సతీష్ కుమార్ కార్యదర్శి జంగమయ్య ట్రెజరర్ సుదర్శన్ కోఆర్డినేటర్ డాక్టర్ బయ్యారెడ్డి లు తెలిపారు. ఆదివారం స్థానిక షిరిడి సాయిబాబా దేవస్థానం నందు వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుండి మార్చి రెండవ తేదీ వరకు ధ్యాన సప్తాహ మహాసభలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర చుకోవాలని వారు తెలిపారు. ఈ మహాసభలు రాయచోటిలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం ఎస్ఎన్ కాలనీ నందు ప్రతిరోజు సాయంత్రం 5:30 నుండి ఉదయం 8:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధ్యాన మహాసభలకు వచ్చేవారు వెజిటేరియన్‌గా ఉంటూ జీవ హింస చేయకుండా ఉన్నట్లైతే మంచి ఆరోగ్యం తో పాటు మంచి జీవనం సాగిస్తారన్నరు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని వారు వివరించారు.



## అట్టహాసంగా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

### హాజరైన జనసేన,టిడిపీ నాయకులు – మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయం అట్టహాసంగా ప్రారం భమై ంది. తంబళ్లపల్లి,పుంగనూరు, పీలేరు, రాయచోటి నియో జకవర్గాల నుండి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆదివారం వేద పండితుల మంత్రాల నడుమ జనసేన పార్టీ కార్యాలయాన్ని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మహేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ పుంగనూరు ఇంచార్జ్ చిన్న రాయల్,రాయచోటి ఇంచార్జ్ పఠాన్,నాయకులు నరేష్,చైతన్య,కుప్పం ఇంచార్జ్ ఆదిత్య,నరేష్ చిత్తూరు జిల్లా నాయకులు కలప రవి,మోహన్ ప్రదీప్,కరుణాకర్,టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భవాని ప్రసాద్,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.ఇందులో భాగంగా మదనపల్లి పట్టణంలోని పురవీధుల మీదుగా జనసేన పార్టీ నాయకులు 200 బైకులతో బైక్ ర్యాలీ నిర్వహిం చారు.ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో జనసేన – టిడిపి ఉమ్మడి అభ్యర్థులు గెలుపుకి కృషి చేస్తామని,జనసేన టిడిపి కార్యకర్తలకు జనసేన పార్టీ కార్యాల యం అందుబాటులో ఉంటూ ఓటర్ రిజిస్ట్రేషన్ ,బూత్ డీటెయిల్స్ ఎలక్షన్ సంబంధించిన అన్ని అంశా లను అందుబాటులో ఉంచామన్నారు.తన ఆహ్వా నం మేరకు కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చే సిన జనసేన,టిడిపి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం టిడిపి నాయకులు జోలపాళ్యం భవాని ప్రసాద్,ఆర్.జె. వెంకటేష్ మాట్లాడుతూ మొదటి నుంచి జనసేన పార్టీ సిద్ధాంతాలను డాక్టర్ మైఫోర్స్ మహేష్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లార న్నారు.భవిష్యత్తులో ఆయన రాజకీయంగా మరిన్ని పదవులు అలం కరించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీకి సంబంధించిన పుంగనూరు, రాయ చోటి,కుప్పం ,పీలేరు,తంబళ్లపల్లి నియోజక వర్గ ఇన్చార్జిలు మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రారంభిం చిన పదమటి నియోజకవర్గంలో పార్టీ బలపడ దానికి ఎంతో కృషి చేసిన జనసేన పార్టీ మహేష్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో పార్టీని బలోపేతం చేసి అన్ని నియోజకవర్గంలో జనసేన టిడిపి అభ్యర్థులు విజయానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు అమర్ నారాయణ,మహిళా నాయ కురాలు శోభా, సునీత,నగీన జనసేన పార్టీ నాయకులు తోట కళ్యాణ్, ఆసి, మంజు, పతి, రతీష్, చిరంజీవి, సందీప్ రెడ్డి, అయాజ్, జాఫర్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల ఎస్టీ సాధనే లక్ష్యంగా రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం

### – వాల్మీకి సంఘం ఏపీ అధ్యక్షులు పులి శ్రీనివాసులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వాల్మీకుల ఎస్టీ సాధనే లక్ష్యంగా దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న ఉద్యమ నాయకుల స్ఫూర్తితో జయహెూ వాల్మీకి రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పులి శ్రీనివాసులు పేర్కొన్నారు.ఆదివారం ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జయహెూ వాల్మీకి పోస్టర్లు వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పులి శ్రీనివాసులు ఆద్వర్యంలో వాల్మీకి సంఘం నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మార్చి 3వ తేదిన మదనపల్లె టౌన్ శ్రీరామ కళ్యాణ మండపంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ప్రకటించారు.2024 సార్వత్రిక ఎన్నికలలో వాల్మీకుల ఓటును అస్త్రంగా మలిచి ఎస్టీ పునరుద్ధరణ సాధించడం ఎలా అనే అంశంపై రాష్ట్రస్థాయి వాల్మీకి నాయకులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తమ విలువైన సూచనలు సలహాలు అందిస్తారని వెల్లడించారు.రాష్ట్రంలోని వాల్మీకి కుల పెద్దలు,సంఘాల నాయకులు 67 సంవత్సరాలుగా ఎస్టీ పునరుద్ధరణ కోసం చేస్తున్న పోరాటంలో ప్రభుత్వంపై వివిధ రకాలుగా ఒత్తిడి తెచ్చి అసెంబ్లీ నుండి పార్లమెంటు స్థాయికి తీసుకుని వెళ్ళడం జరిగిందన్నారు.అయితే పూర్తి స్దాయిలో విజయం సాధించడానికివచ్చేఎన్నికలనుఅస్త్రంగా మలుచు కుని విజయం సాధించాలనే లక్ష్యంతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింద న్నారు.మార్చి 3న నిర్వహించే జయహెూ వాల్మీకి రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రతి వాల్మీకి హజరై జయప్రదంచేయాలనిపిలుపునిచ్చారు.ఈ సమా వేశంలో వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ నాయ కులు సద్దల జయసింహ,వలసల మంజునాథ్, అరవ నిర్మలమ్మ,పార్వతమ్మ,సాకే కాంతమ్మ,బొంత సమలమ్మ,జోలపాళ్యం గీత,శ్రీనివాసులు,బగ్గిరి దేవా,బొంత సోము,కొండయ్య గారి చంద్రశేఖర్, మురాన్నగారిచంద్రశేఖర్,సాకేశ్రీనివాసులు, బొంత రామకృష్ణ,శంకర, సురేష్, వలసల శ్రీనివాసులు, అనపగుట్టమల్లికార్జున,అనపగుట్ట శంకర, తవలం మర్రి జయరామ్,కార్తిక్,శ్రీనాథ్ పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు పరీక్షల కిట్ల పంపిణీ



**కడప మేజర్ న్యూస్ :** పదో తరగతి చదువుతున్న సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు పోతురాజు చారిటబుల్ ట్రస్ట్ పరీక్షల కిట్లను ఉచితంగా పంపిణీ చేసింది. ఆదివారం పోతురాజు చారిట బుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పోతురాజు నారా యణమ్మ రెండో వర్ధంతిని పురస్కరించుకొని సిద్ధవ టం లోని ఎస్సీ ఎస్టీ సంక్షేమ గృహాల్లోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే వస్తువులనుఅందించింది.ఈ సంద ర్భంగా ట్రస్టు ప్రతినిధులు పుట్టపర్తి జిల్లా బుక్క పట్నం తహిసిల్దరు భారతి,సుభాష్ బాబు, పురు షోత్తం, లోకేష్, భారతి,నరసింహ బాబు,వెంక టేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ దళిత బహుజన విద్యార్థులు దాతలు అందించిన సహకారంతో ఉన్నత స్థానాలకు చేరు కోవాలని అన్నారు. రేపటి తర విద్యార్థులకోసం మీరంతా ఆదర్శంగా నిలిచి అంబేద్కర్ ఆశయ సాధనలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాలకు డాక్టర్ బాబాసాహెబ్ ఎన్నో మార్గాలు చూపించారని ఆ దిశగా హక్కులు సాధించు కావాలన్నారు. కార్యక్రమం లో పోతురాజు కుటుంబ సభ్యులతో పాటుగా మాల ఐక్యవేదిక, అంబేద్కర్ యువజన సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## సిద్ధం సభకు హాజరైన మదనపల్లి వైసీపీ నాయకులు

### – అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అనంతపురం జిల్లా, రాప్తాడులో జరిగిన సిద్ధం భారీ బహిరంగ సభకు మదనపల్లె నుండి ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,ఏపీఎండీసీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాంలతో కలిసి అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,ఇరిగేషన్ డైరెక్టర్ దండాల రవిచంద్రా రెడ్డి,సోషియల్ మీడియా కో–ఆర్డినేటర్ మిద్దింటి కిషోర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్.ఏ.కరీముల్లా మాట్లాడుతూ త్వరలో జరగబోవు ఎన్నికల సంగ్రామానికి రాయలసీమలో వైసీపీ శ్రేణులను సమాయత్తం చేయాలనే ఉద్దేశంతో రాప్తాడులోసిద్ధంసభ నిర్వహిం చడం జరిగిందన్నారు. ఈ సభకు రాయలసీమ నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి వైసీపీ నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారని దీంతో రాప్తాడు జన సంద్రంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రజలకు మేలు చేసి ఉంటేనే తనకు ఓటు వేయాలని ముఖ్యమంత్రి జగన్ కోరుతున్నారని,ఇదే ఆయన సుపరిపా లనకు నిదర్శనమన్నారు. నవరత్నాల పథకాలతో రాష్ట్రంలోని అర్హులైన ప్రజలందరికీ లబ్ధి చేకూరిందన్నారు.సిద్ధం భారీ బహిరంగ సభలకు తరలివస్తున్న ప్రజా నీకాన్ని చూసి ప్రతిపక్ష టీడీపీ దాని మిత్రపక్షమైన జనసేన పార్టీలకు గుబులు మొదలైందన్నారు.మరోసారి ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని,తద్వారా ముఖ్యమంత్రిగా సీఎం జగన్ రెండోసారి బాధ్యతలు స్వీకరిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సిద్ధం సభకు తరలివెళ్లిన వైసీపీ శ్రేణులు



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** మండలంలోని గుర్రప్ప గారి పల్లె పంచాయతీ సర్పంచి విజయలక్ష్మి భర్త ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అనంతపురం లో ఆదివారం జరగనున్న ముఖ్యమంత్రి జగన్ జగన్మోహన్ రెడ్డి సిద్ధంఎన్నికల శంఖారావ సభకు గుర్రప్ప గారి పల్లె గ్రామ ప్రజలు , నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని జగనన్న కు మద్దతుగా నిలవాలని సర్పంచి విజయలక్ష్మి భర్త ఈశ్వరయ్య ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సభకు ప్రజలు తరలివచ్చారని జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన వారందరూ కూడా రావడం జరిగింది అన్నారు గ్రామం నుండి వందలాదిమంది వెళ్లడం జరిగింది అన్నారు. మా తరపున నుండి సభకు వచ్చిన వారికి అన్ని సౌకర్యాలు కల్పించామని సర్పంచ్ విజయలక్ష్మి తెలిపారు అనంతరం ఎంపీపీ రాజేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ అభిమానంతో ఈ కార్యక్రమం కు విచ్చేయు ప్రజలు వారి గ్రామ నాయకులు సంప్రదించి రావాలని కోరారు. మన నాయకులు రవాణా సౌకర్యం కల్పించారు. బస్సులు, పెట్టడం జరిగింది. కావున ప్రతి ఒక్క వైసిపి కార్యకర్త, నాయకులు ప్రజలు తమ బాధ్యతగా భావించి సభను జయప్రదం చేసి అక్కడ మన రాజంపేట ప్రజాప్రతినిధులకు మద్దతు తెలపాలన్నారు సభకు వెళ్లువారు ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు అని సౌకర్యాలు చూసుకోవాలని తెలిపారు

**– కొత్తపల్లి పంచాయతీ ఇంచార్జ్ మహేష్ బాబు వెల్లడి మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీలో త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికలకు వైయస్ఆర్సీపీ శ్రేణులను సమాయత్తం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలను నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ఆదివారం అనంతపురం జిల్లా,రాప్తాడులో సిద్ధం భారీ బహిరంగ సభ జరిగింది.ఈ సభకు మదనపల్లి మండలం,కొత్తపల్లి పంచాయతీ ఇంచార్జ్ మహేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామ కన్వీనర్ నాగార్జున, కొత్తిండ్లు కన్వీనర్ అభి,బాషా, నిమ్మనపల్లి మండలం వైసిపి నాయకుడు ఖాదర్ బాషా,కార్యకర్తలు నాయకులు ఆర్.బాబు, ఎం.మోహన్ బాబు,ఇ.భాస్కర్,వి.శ్రీనివాసులు, ఎం.నవీన్ సాయి,వల్లూరు రాజు,మోపురి ప్రసాద్,గంగాధర్, దండువారిపల్లి వేణు,రజక హరి,అబీబ్ బాషా మరియు నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక బస్సులో సిద్ధం సభకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు.ఇందుకుగాను ఏపీకి కేంద్రం ర్యాంక్ ప్రకటించడం ఆయన గొప్ప పాలనకు నిదర్శనమన్నారు.రాప్తాడు సిద్ధం సభకు రాయలసీమ జిల్లాల్లోని 52 నియోజకవర్గాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రసంగం వైసీపీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నింపిందన్నారు. త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో వైఎస్ ఆర్సిపి అఖండ విజయం సాధించడం ఖాయమని, జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



### సిద్ధం సభకు భారీగా తరలి వెళ్ళిన నగరిగుట్ట వాసులు

**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం సభకు పులివెందుల నగరిగుట్ట సరస్వతి విద్యా మందిరం వద్ద ఉన్న భాష ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఆదివారం పులివెందులలో బయలుదేరిన బస్సును నగరిగుట్ట లో ఉన్నటువంటి వైఎస్ఆర్సిపి నాయకుడు భాషా జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా




భాష మాట్లాడుతూ రాప్తాడులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న సిద్ధం సభకు తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాప్తాడు సిద్ధం సభలో వైకాపా మేనిఫెస్టోను విడుదల చేయనున్నారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కావాలనిఆయనమళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు ఎన్నికల కోసం ఎదురుచూపు పెట్టుకొని ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో వైకాపా ప్రభుత్వం అధికారం లోకి రావడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంల సరస్వతి విద్యా మందిరం వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.



### వేముల మండలం నుంచి సిద్దం సభకి భారీగా తరలి వెళ్ళిన నాయకులు

**వేముల మేజర్‌న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడు సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా నేత ప్రియతమ నాయకులు వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం చేపట్టిన సిద్దం సభ కు వేముల మండలం నుంచి వేముల మండల వైకాపా కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,కడప జిల్లా గ్రంధాలయ ఛైర్పర్సన్ లింగాల ఉషారాణి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,రాష్ట్ర పిసిబి సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,మండల పరిశీలకులు లింగాల రామ లింగారెడ్డి(వేల్పుల రాము) అధ్వర్యంలో మండలం లోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో మండల నాయకులు,సర్పంచ్ లు ,ఎంపీటీసీ లు, ప్రజా ప్రతినిదులు మాజీ ప్రజా ప్రతినిదులు, అభిమానులు ,కార్యకర్తలు వేల సంఖ్యలో సిద్దంకి వెళ్ళారు.అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున సిద్దం సభ కి హాజరు అయ్యారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్వర్యంలో అశేష జనవాహినీ మధ్య సిద్ధం సభకు తమ వంతుగా వేల సంఖ్యలో వేముల మండలం నుంచి హాజరు అయ్యం అని అన్నారు.మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీ ముఖ్య మంత్రి గా చేసుకుంటాంఅని వారు తెలిపారు.అంతే కాకుండా 175కి175 సీట్లు జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో సాధిస్తాం అన్నారు.అంతే కాకుండా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి గారిని వరుసగా మూడో సారి అఖండ మెజారిటీతో మళ్ళీ పార్లమెంట్ కి పంపి హ్యాట్రిక్ విజయం సాధిస్తాం అన్నారు. ఈ సిద్దం సభకు హాజరు అయిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# అస్తవ్యస్తంగా మోడీ పాలన



### జీఎస్టీ, గ్యాస్ , వస్తువుల పెరుగు దలతో ప్రజలు నడ్డి విరుస్తున్న మోడీ ప్రభుత్వం

**అన్నమయ్య మేజర్‌న్యూస్ :** దేశంలో మోడీ పాలన అస్త వ్యస్తంగా ఉందని ప్రజలపై అధిక ధరలతో పాటు జివిస్టి, తదితర వస్తువుల పెరుగు ద లతో బాదుడు ప్రజల నడ్డి విరిస్తోందని రాయచోటి డీసీసీ చీఫ్ సెక్రటరీ అమీర్ బాషారాయచోటి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పార్టీ పట్టణ ప్రెసిడెంట్ ఖాదర్ ఖాన్ లు అన్నారు. వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో పార్టీ చీఫ్ సెక్రటరీ అమీర్ బాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలలో బలమైన నమ్మకాన్ని కలిగి ఉందని, పార్టీ కి దివంగత నేత గౌరవనీయులైన వై ఎస్ రాజశేఖర రెడ్డి చాలా సేవ చేసారని. ఆయన లేని లోటుని ఇప్పుడు ఆయన కుమార్తె వై ఎస్ షర్మిల పూర్తి చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల ల్లో కాంగ్రెస్ పార్టీతప్పకుండా విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ సమావేశం లో భాగంగా పార్టీ డీసీసీ ప్రెసిడెంట్ అల్లాబకష్ మాట్లాడుతూ ఇలా అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజలందరు స్వచ్ఛందంగా చేరుతున్నారని, రాబోవు ఎన్నికలల్లో అన్ని స్థానాలల్లో తమ పార్టీ నుంచి పోటీ తప్పకుండా చేస్తారాని తెలిపారు. రాయచోటి పట్టణానికి సంబంధించి పట్టణ ఇంచార్జ్ లను నియమించారని, త్వరలోనే కాంగ్రెస్ పార్టీ తమ మానిఫెస్టో ని తెలుపుతుందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా నని ఇంకా పార్టీ బలోపేతం కు కూడా కృషి చేస్తానని ఈ సందర్బంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ముఖ్యంగాకాంగ్రెస్ పార్టీ చీఫ్ అమీర్ బాషా,పట్టణ ప్రెసిడెంట్ ఖాదర్ ఖాన్, డీసీసీ అధ్యక్షుడు అల్లాబకష్,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అఫ్రీన్ మండల అధ్యక్షురాలు నాగలత లు పాల్గొన్నారు

# లోయోలా ఎన్. ఎన్.ఎస్ విద్యార్థుల కళాశాలలో శ్రమదానం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని లోయోలా కళాశాలలో ఎన్.ఎన్.ఎస్. విద్యార్థులు కళాశాల లో శ్రమదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ అమల్ ఆరోక్య రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్.ఎన్.ఎస విద్యార్థుల శ్రమ దానం అంతో ఆదర్శనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎన్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసిర్ జి. శంకరయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ ఆర్యవైశ్యసభ నూతన అధ్యక్షుడిగా ఎన్నిక



కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నూతన కమిటీ ఎన్నిక

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంకు శ్రీ ఆర్యవైశ్య సభకు నూతన అధ్యక్షుడిగా మల్లెంకొండు సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఆలయం ట్రస్టీలు కర్నాటి జనార్ధన్, వంకదార నటరాజ గార్ల ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు ప్రధాన కార్యదర్శిగా మలిపెద్ది వెంగయ్య, కోశాధికారిగా సన్నితి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఆలయంలో ఎటువంటి తప్పులు జరగకుండా అని జాగ్రత్తలు తమ కనుల్లో జరుగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శరణా వెంకట కిషోర్, లక్ష్మి నారాయణ,రాధామనోహర్, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ భోగాంజనేయ స్వామిబ్రహ్మోత్సవంలో రాజంపేట జనసేన పార్టీసమన్వయ అతికారి దినేష్

**నందలూరు మేజర్‌న్యూస్ :** రథసప్తమి సందర్భంగా రాజంపేట నియోజక వర్గం నందలూరు మండలం కుంపినీ పురం గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ భోగాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకి ఉత్సవ కమిటీ మరియు నూకినేని పల్లె పంచాయతీ జనసైనికుల అహ్వానం మేర ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజంపేట జనసేన పార్టీ సమన్వయ అతికారి దినేష్ స్వామి వారి బ్రహ్మోత్స వాలు వాలలో భాగంగా ఆదివారం జరుగుతున్న రథోత్సవ ఉత్సవంలో పాల్గొన్న అతికారి దినేష్ ని జనసేన నాయకులు,జనసైనికులు, గ్రామ ప్రజలు ఆడుగుఆడుగునా శాలువలు కప్పి పూలు చల్లుతు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో అతికారి దినేష్ కి సన్మానం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొట్టే శ్రీహరి,గుగ్గిళ్ళ నాగర్జన,ఉపేంద్ర, పోలిశెట్టి శీనువాసులు,మస్తాన్ రాయల్,గురివిగారి వాసు,వినయ్ స్థానిక జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు భారీగా పాల్గొన్నారు



# వేముల మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి బాటలో నడిపిస్తాం

## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి బాటలో నడిపిస్తామని, అందులో భాగంగా మండల పరిధిలోని ప్రతి గ్రామం ను అభివృద్ధి చేస్తున్నాం అని, గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం గ్రామల అభివృద్దే వైకాపా ప్రభుత్వ లక్ష్యం కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు.ఆదివారం ఉదయం 6.30కి వేముల మండలం లోని పెర్న పాడు గ్రామం లో పలు ప్రారంభోత్సవాలలో భాగంగా పెర్నపాడుకు విచ్చేసిన కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డిని వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సత్యప్రవతమ్మ దంపతులు, జెడ్పిటిసి కోకటం వెంకట బయపు రెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,పిసిబి సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,మండల పరిశీలకులు లింగాల రామ లింగారెడ్డి ,సర్పంచ్ లక్ష్మి కాంతమ్మ,యువ నాయకులు నాగెళ్ల పవన్ విశ్వేశ్వర్ రెడ్డి, హర్ష వర్ధన్ రెడ్డి,కాంట్రాక్టర్ రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఘన స్వాగతం పలికి దుశావాలతో సన్మానించారు. అనంతరం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి వారితో కలిసి గ్రామంలో దాదాపు 7 కోట్ల రూపాయలతో గ్రామ అభివృద్ధికి సంబంధి ంచిన పలు ప్రారంభోత్సవాలను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నిర్వహించారు.అందులో భాగంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ సురక్షమైన మంచినీరు తాగాలని సదుద్దేశంతో రూ.8.50 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్యూరీ ఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం వేముల మండలం మొట్ట మొదటి మండల అధ్యక్షులు కే. శె.నాగెళ్ళ అంకిరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఆయన సేవలను స్మరించుకున్నారు.అనంతరం రూ.60 లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయంను,3 కోట్లతో వేసిన బిటి రోడ్డు ను,అలాగే దాదాపు 2 కోట్లతో నిర్మించిన శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి నూతన గుడిని ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే 1కోటి రూపాయలతో నిర్మించిన గోడౌన్ ను ప్రారంబించారు. అంతక ముందు ప్రధాన అర్చకులు కిరణ్ కుమార్ శర్మ అధ్వర్యంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి కి పూర్ణ కుంబాలతో స్వాగతం పలికారు అంతే కాకుండా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి గుడి లో గుడి ప్రదక్షణ చేసి ,అక్కడే దేవాదాయ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిలాఫలకం ను ఆవిష్కరించారు.అనంతరం గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు తమ సమస్యలను ఎంపీ దృష్టికి అర్జీల రూపంలో తీసుకెళ్లగా వారి సమస్యలను పరిష్కా మార్గం దిశగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే తమ ప్రభుత్వ లక్ష్యమని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు ప్రతి గ్రామంలో అన్ని వసతులను పొందుపరిచే విధంగా మన ప్రభుత్వం పనిచేస్తుందని,అందుకు నిదర్శనమే ఈ ప్రారంభోత్సవాలుఅన్నారు.గత ప్రభుత్వాలతో పోలిస్తే నేడు వైకాపా ప్రభుత్వ హయాంలో మారుమూల గ్రామలు కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేషాయన్నది వాస్తవమని, అందుకు ప్రతి గ్రామంలో కూడా గ్రామ వార్డు సచివాలయాలు,విలేజ్ క్లినిక్ లు,రైతు భరోసాకేంద్రాలు,లైబ్రరీలు,ఇంగ్లీష్ మీడియం స్కూల్స్,రైతులుపండించినపంట నిల్వ ఉంచుకోవడానికిగోదాములుఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,ఈ ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సి ఐ గోవిందరెడ్డి,ఏడీఏ శ్రీకాంత్ రెడ్డీ, కాంట్రాక్టర్ నారాయణ రెడ్డి, యువ నాయకులు నాగెళ్ళ మహేశ్వర్‌రెడ్డి, లాయర్ హరినాథ్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లు మల్ రెడ్డీ, జే సి యస్ కన్వీనర్ వర్రా రవీంద్రా రెడ్డి,సర్పంచ్ లు,చెన్నారెడ్డి, అర్జున,ఎంపీటీసీలు,అధికారు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, టౌన్, అర్బన్

**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్

**మైదుకూరు నియోజకవర్గంలో**
ఖాజీపేట, బీ మఠం

**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి

**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ, కలకడ, పీలేరు రూరల్, వాయల్పాడు

**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి,
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం

**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,తంబళ్లపల్లె, పెద్దమండెం,
కురుబలకోట

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్

ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# ఘనంగా శ్రీ మారెమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** కడప జిల్లా జమ్మలమడుగు మండలం పూర్వ బొమ్మేపల్లి పంచాయతీ పరిధిలోని దొంతికోన సమీపంలో ఆదివారం శ్రీ మారెమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మూడే నామ నాయక్ విగ్రహాన్ని అందించగాకంచుకోట తండా కు చెందిన మూడే సుబ్బరాయుడు నాయక్, మూడే రాముడు నాయక్ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట జరిగిన అమ్మవారు ప్రతి ఒక్కరిని సుఖశాంతులతో చూడాలని వాళు సూచించారు ఆవరణలో నిర్వాహకులు చేపట్టిన అన్న దాన కార్యక్రమంలో పూర్వ బొమ్మేపల్లి, చిటిమటి చింతల గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా స్వామివారికి చక్రస్నానం...



స్వామివారికి చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

**ములకలచెరువు , మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరాలయంలో ఆదివారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి చక్రస్నానం కార్యక్రమం వేద పండితులు వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి తోపాటు దేవేరిలకు ప్రత్యేక పుష్పాలంకరణ అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలతో టీటీడీ ప్రధాన అర్చకులు కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్ బాబు లు వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవదేవుడి చక్ర స్నానం కార్యక్రమం ఆగమ శాస్త్రం ప్రకారం మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, గోవింద నామస్మరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు స్వామివారి భజనలు, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సభికులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాలను టిటిడి ఏఈఓ గోపీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ దుష్యంత్ కుమార్, సిబ్బంది రవి, రమేష్ ల పర్యవేక్షణలో నిర్వహించారు.


సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

ఈ నెంబర్లకు సంప్రదించండి


# సోషల్ మీడియా చాలా కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** సోషల్ మీడియా చాలా కీలకమైందని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు ఆదివారంజమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా అవగాహన కార్యక్రమం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బారామిరెడ్డి .ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సోషల్ మీడియా పాత్ర కీలకం అన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు సోషల్ మీడియా వేదికగా చాలా క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. అధికార పక్షం ఎటువంటి అభివృద్ధి చేయకపోయినా వాళ్ల సోషల్ మీడియా లో చేయినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ఈ దుర్మార్గపు పాలనను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టి ప్రజలను చైతన్యపరచాలన్నారు.వైసీపీ పార్టీ పెయిడ్ ఆర్టిస్టులను రంగంలోకి దింపి బూతులు తిడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తారని వాటి అన్నింటినీ తిప్పి కొట్టి చంద్రబాబు గారి విజన్ ను ప్రజలకు తెలియజేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా,తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలోరాష్ట్రకార్యదర్శి రమణారెడ్డి, కడప పార్లమెంటు అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ఐటీడీపీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



హాజరైన కార్యకర్తలు ప్రజలు

# పేదలకు అన్నదానం..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** మనిషికి ఆకలి తీర్చడం ఎంతో పుణ్యం , శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కడప నగరంలోని కలెక్టర్ ఆఫీస్, ఆర్టీసీ బస్టాండ్, రోడ్ల పైన ఉన్న అనాధలకు, అభాగ్యులకు అన్నదానం చేసినట్లు తెలిపిన ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం పుణ్య కార్యం అంటూ వారం వారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా శ్రీ ఈశ్వర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ తాడిగొట్ల అమర్నాథ రెడ్డి సహకారంతో అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు, కొంతమందికైనా అభాగ్యులకు ఆకలి తీర్చాలి అనుకోవడం, దేవుని గుడికెళ్లి టెంకాయ కొట్టినంత పుణ్యకార్యం అన్నారు, ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వర్కర్ జ్యోతి, ట్రస్ట్ సభ్యులు అమర్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా శ్రీ మారెమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** కడప జిల్లా జమ్మలమడుగు మండలం పూర్వ బొమ్మేపల్లి పంచాయతీ పరిధిలోని దొంతికోన సమీపంలో ఆదివారం శ్రీ మారెమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మూడే నామ నాయక్ విగ్రహాన్ని అందించగాకంచుకోట తండా కు చెందిన మూడే సుబ్బరాయుడు నాయక్, మూడే రాముడు నాయక్ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట జరిగిన అమ్మవారు ప్రతి ఒక్కరిని సుఖశాంతులతో చూడాలని వాళ్ళు సూచించారు ఆవరణలో నిర్వాహకులు చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో పూర్వ బొమ్మేపల్లి, చిటిమటి చింతల గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై దాడి అమానుషం

– ఎపి జర్నలిస్ట్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి



**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడు వద్ద జరిగిన సిద్ధం సభ లో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ క్రిష్ణ పై వైకాపా కార్యకర్తల దాడి అమానుషం అని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి మండిపడ్డారు. న్యూస్ కవరేజ్‌లో ఉన్న ఫోటో జర్నలిస్ట్ పై పైశాచికం గా దాడిచేయడం చూస్తుంటే ప్రజాస్వామ్యం లో ఉన్నామా లేదా అటవిక రాజ్యం లో ఉన్నామా అన్న ఆందోళన కలుగుతోందని ఆయన అన్నారు. ఫోటో గ్రాఫర్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యం లో పత్రికాస్వేచ్ఛ చాలా ముఖ్యమని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో భావప్రకటన స్వేచ్ఛ కనుముగుఅవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు

# జగన్ ఇంటికి పోయేందుకు సిద్ధం



**అన్నమయ్య ,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంటికి పోయేందుకే మూట మూల సద్దుకొని సిద్ధమనే కార్యక్రమం పెటుట్కున్నారని టిడిపి రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు. అన్నారు. వీరబల్లి టౌన్, నందు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు రాష్ట్ర బీసీ అధ్యక్షులు కొల్లురవీంద్ర పిలుపుమేర కు జయహో బిసి సమావేశం ఏర్పాటు చేయడమైనది అని ఈ సమావేశంలో బీసీలంతా ఏకతాటిపై కొచ్చి రాబోయే ఎలక్షన్‌లో రాజంపేట ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు ని ఎమ్మెల్యే చేసుకొని చంద్రబాబు నాయుడు కి కానుక ఇచ్చి మన రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాలని కొనియాడారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లి వెంకట్రమన నాయుడు కొల్లి రవి నాయుడు హరికృష్ణ (గ్రందే వండ్లపల్లి) నాగార్జున రాంప్రసాద్ వెంకటేష్ రాయరమణ ఇంకా బీసీ నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 25వ డివిజన్లో టిడిపిలో 2వందల మంది చేరికలు



**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలోని 25వ డివిజన్ లో లాయం గిరీష్ కుమార్‌ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో పెద్ద ఎత్తున200 మంది చేరికలు కొనసాగాయి. ఆదివారం చేరికల కార్యక్రమానికి టిడిపి కడప పార్లమెంటు ఇంచార్జి శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్చార్జి మాధవి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాధవి రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం అంజాద్ బాష దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. టిడిపి అధికారంలోకి రాగానే అహ్మద్ బాషను బట్టలు ఊడదీసి కొడతానని హెచ్చరించారు. నా తమ్ముడు ఇలానే మాట్లాడతాడని అంజాద్ బాష చెప్పడం సిగ్గుచేటని, నీ కూతురిని కూడా అలాగే మాట్లాడతారని ప్రశ్నించారు. వైసిపి మృగాలను తరిమికొట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తట్టా బుట్టా సర్దుకుని పోయేలా ప్రజలు రోడ్డులో తరిమికొట్టాలని కోరారు. కార్యకర్తలకు అండగా ఉంటామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేసే బాధ్యత నాది అన్నారు. నన్ను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. గిరీష్ కుమార్, నవీన్ శైలజ పార్టీలో చేయడం హర్ష నియమన్నారు. భయపడేవారు ఇక్కడ ఎవరూ లేరన్నారు. నగర్ అభివృద్ధికి ఉన్నామని తెలిపారు. తమ్ముడి మాటలకు ఎమ్మెల్యే విచారణ వ్యక్తం చేశారు అనుకుంటే ప్రోత్సహించడం దారుణ మన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# చేనేతలకు అండగా నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** తండ్రి ఆస్తిలో వాటా కావాలని కొట్టకునేవాళ్ళు, తండ్రి పదవి కావాలని పార్టీలు పెట్టేవారున్న నేటి పరిస్థితుల్లో తన తండ్రి పేరు నిలబెట్టడానికి ఒక ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి రక్తదాన శిబిరాలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా ఎన్టీఆర్ ఆరోగ్యరథాల ద్వారా వైద్యసేవలు, ఎన్టీఆర్ జలశుద్ధికేంద్రాలు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా లక్షలాది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, గర్ల్స్ ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహించి బాలికలకు స్కాలర్ షిప్స్ అందించడమే కాకుండా వారికోసం ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్స్, ఇంటర్ డిగ్రీ మహిళా కళాశాలలు స్థాపించడం, కోవిడ్ సమయంలో వేలాదిమందికి రిలీఫ్ఫండ్ అందించి తగిన రీతిలోవైద్యసదుపాయం కల్పించడం,కర్నూలు, ఉత్తరాఖండ్,కేరళ, వైజాగ్, తిరుపతిలలోవరదలు ముంచెత్తినప్పుడుసహాయకచర్యలు చేపట్టి అక్కడివారిని ఆదుకోవడం, ఎన్టీఆర్‌సంజీవని ఆరోగ్యకేంద్రాల ద్వారానిర్విరామంగా వైద్యసేవలుఅందిస్తూ రాజకీయాలకుఅతీతంగా పలు అవార్డులుస్వంతం చేసుకుంటూ గత 27సంవత్సరాలుగా,నారా భువనేశ్వరి ఒకవైపు దూసుకుని పోతుంటేమరోవైపు ఆమె కోడలు, స్వర్గీయఎన్టీఆర్ మనుమరాలిగా నారా బ్రాహ్మణి చేనేతలకు పూర్వవైభవంతెచ్చేందుకు, ఆ రంగానికిప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు తీసుకుని వచ్చే ప్రయత్నంలో భాగంగా మంగళగిరిలో నేసినచేనేత చీరలు ధరించి, చేనేతలపరిరక్షణే ధ్యేయంగా టాటా–తనేరా సంస్థ సహకారంతో పైలట్ ప్రాజెక్ట్ వీవర్ శాల ను ఆరభించి చేనేతలకుచేయూతనందించే బృహత్తరప్రణాళికకు శ్రీకారం చుట్టడమేకాకుండా వారికి ఆధునాతనచేనేత మగ్గాలు సమకూర్చిఆధునిక హంగులతో రంగులఅద్దడంలో శిక్షణ యిప్పించాలనిఅలాగే నూతన యంత్రాలవినియోగం పట్ల అవగాహన కల్పించి ప్రపంచ మార్కెట్ కుధీటుగా తర్ఫీదునిచ్చే విధంగాచేనేతలను తీర్చి దిద్దడం, రంగులఅద్దే ప్రక్రియలో కొన్ని కెమికల్స్‌వలన చేనేతలు అనారోగ్యాల బారిన పడకుండా తీసుకోవల్సినచర్యల గురించి కూడా ఆలోచించిచేనేతల సమస్యలను శాశ్వతంగాపరిష్కరించి వారి కష్టానికి తగినప్రతిఫలం అందేలా కృషిచేయడానికినడుంబిగించిననారాబ్రాహ్మణి, నారా భువనేశ్వరి ఆంధ్రప్రదేశ్ కే గర్వకారణమని కొనియాడిన యీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ పద్మశాలీయ సాధికారిక కన్వీనర్ పాలా సుబ్బరాయుడు, కడప పార్లమెంటరీ తెలుగు వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, తెలుగుయువత నాయకులు ఆర్.మహేష్ బాబు లు పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిర దర్శనానికి బయలుదేరిన హిందూ బంధువులు

## అయోధ్య దర్శనానికి మైదుకూరు నుండి 40 మంది





**మైదుకూరు మేజర్ న్యూస్ :** అయోధ్యకు బయలుదేరిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవికా సేవకులు హిందూ బంధువులు అయోధ్య రామ మందిర దర్శనానికి మైదుకూరు ఖండాకు సంబంధించిన స్వయంసేవక్ సంఘ సభ్యులు మహిళా విభాగం సేవిక సమితి సభ్యురాల్లు సుమారు 40 మంది సభ్యులు తరలి వెళ్లారు. స్థానిక సాయిబాబా ఆలయం నుండి రామనామ జయ జయ నినాదాలు చేస్తూ భాజాప కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు కండ కార్యవాహ పాశం అనిల్, కమతం లక్ష్మీనరసయ్య, కండ ప్రచార ప్రముఖ భూమి రెడ్డి రవి కళ్యాణ్, కండ శారీరక ప్రముఖ నవీన్ కుమార్, హరినాథ్ , లక్ష్మీనారాయణ రెడ్డి, రంజిత్ కుమార్ ,భూమిరెడ్డి మాధవి లత ల ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు రామ మందిర దర్శనానికి ఆదివారం ఎర్రగుంట్ల ఆస్త స్పెషల్ ట్రైన్ ద్వారా అయోధ్యకు బయలుదేరారు.

# శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామం కీర్తిశేషులు యాపరాల వెంకట రామన్ సన్నీ ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా అనురాగం ఆప్యాయతలు పంచుతూ అందరి అభిమానాలు పొంది కుటుంబ ఉన్నతికై ఎంతో తోడ్పడి మా హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నావని నువ్వు మా నుండి దూరమై నేటికి ఎనిమిది సంవత్సరాలు గడచిన నీ మధుర స్మృతులు కలకాలం పదిలంగా మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి జ్ఞాపకార్ధంగా కుటుంబ సభ్యులు నాన్న యపరాల పెద్ద వెంగయ్య గారి వెంకటసుబ్బయ్య తల్లి చిన్నక్క,అన్న యాపారాల సుబ్బారావు, వదిన రాజేశ్వరి అన్న కుమార్తెలు తేజస్విని, అనిత మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వృద్ధులకు బిర్యానిఅన్నదానంచేపట్టడం జరిగింది. మైదుకూరు లోని శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ శివ, జాన్ సెక్రటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్ గారి సేవా సంస్థ ద్వారా సందర్శించగా ఎర్రగుంట్ల ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు బిర్యాని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ వర్ధంతి ద్వారా సమాజ సేవలో పాలుపంచుకున్నందుకు వారి కుటుంబానికి కుటుంబ సభ్యులకు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు యూనస్, చిన్న ,వి సునీల్, ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# భాజపా మదనపల్లి పట్టణ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



### ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బిజెపి మదనపల్లి పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారతీయ జనతా పార్టీ నూతన పట్టణ కమిటీ కార్యవర్గాన్ని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ ప్రకటించారు.మొత్తం 24 మందితో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.ప్రధాన కార్యదర్శులుగా కోసూరి భవాని,కొత్తకోట మహేష్, ఉపాధ్యక్షుడుగా కొండయ్య తదితరులతో పూర్తి స్థాయిలో కమిటీని ప్రకటించారు.పలు మోర్చాల అధ్యక్షుల పేర్లను కూడా ప్రకటించారు.యువ మోర్చా అధ్యక్షుడుగా సంతోష్,మహిళ మోర్చా అధ్యక్షురాలిగా మీనాక్షి,ఎస్సి మోర్చా అధ్యక్షుడిగా గణపతి,ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా సురేంద్ర నాయక్,మైనారిటీ అధ్యక్షుడుగా రఫీని ప్రకటించారు.ఈ సందర్భంగా బర్నేపల్లె రవికుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ప్రపంచలోనే అతి శక్తివంతమైన నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ అని కొనియాడారు.అభివృద్ధి చెందిన దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయన్నారు.పదేళ్లలో దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తూ బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని కితాబునిచ్చారు.అన్ని మతాలను మెప్పించి అయోధ్యలో రామమందిరం నిర్మించి 140 కోట్ల మంది భారతీయులకు అంకితం చేసిన ఘనత ప్రధానికే దక్కుతుందన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో 400 ఎంపీ సీట్లు కైవసం చేసుకుని ముచ్చటగా మూడోసారి అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఏపీలో సైతం బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాజంపేట ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లె ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్, పూల నాగరాజు, బాలసుబ్రహ్మణ్యం యాదవ్,కృష్ణయ్య వర్మ,వేణు గోపాల్,మల్లయ్య నాయక్, మధు, జ్ఞానప్రసన్న యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** యస్.బి.వి.ఆర్.డిగ్రీ కళాశాల,బద్వేలు. యన్.యస్.యస్. యూనిట్ 2 సమన్వయకర్త శ్రీ.సి.హెచ్. ఈశ్వరయ్య ప్రత్యేక క్యాంపులో భాగంగా 3 వ రోజు, దత్తత తీసుకొన్న గుంత పల్లి గ్రామంలో అధికారిక విద్య లేదా సాధారణ ఉపాధిలో లేని యువత అనే అంశంపై 50మంది వాలెంటర్లతో సర్వే నిర్వహించారు.ఇందులో హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వవలసినదిగా గ్రామస్థులను కోరినారు.గ్రామస్థులు కూడా సానుకూలంగా స్పందించి సమాచారాన్ని ఇవ్వడం జరిగింది.ఇందులో యన్.యస్.యస్. యూనిట్ 1 సమన్వయకర్త డా.యం.దొరస్వామి నాయక్ కూడా పాల్గొన్నారు.

# పాము కాటేసి మహిళకు తీవ్ర అస్వస్థత



**నిమ్మనపల్లె మేజర్‌న్యూస్:** పొలం పనులు చేస్తున్న మహిళలు పాము కాటేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. నిమ్మనపల్లి మండలంలో శనివారం రాత్రి జరిగిన ఘటనపై బాధితురాలి కుటుంబీకుల కథనం.. మండలంలోని ముస్తూరు పంచాయతీ దిగువపల్లికి చెందిన లక్ష్మీదేవి 45కు ఊరికి సమీపంలోవ్యవసాయ బోరు ఉంది. చీకటి పడేదాక పొలం పనులుచేసిన ఆమెఇంటికిబయలుదేరివస్తుండగా దారిలో పాము కాటేసి తీవ్రఅస్వస్థతకు గురైంది. వెంటనే ఆమెను ఆటోలో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు

# అన్నదానం కార్యక్రమం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లె మండలం ఆనంద నిలయం ఆశ్రమంలో చిట్వేలు మండలం సిద్ధారెడ్డి పల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ నాగన బోయిన ప్రభాకర్, నాగన్న బోయిన. సుబ్బ రత్న, దంపతులు కుమారుడు నాగన్న బోయిన జగదీష్‌తో కలిసి ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో సర్పంచ్ దంపతులు ప్రభాకర్, సుబ్బ రత్న దంపతుల కుమార్తె నాగనబోయిన సంధ్యారాణి 25 వపుట్టినరోజు సందర్భంగా బాల బాలికలకు వృద్ధులకు దివ్యాంగులకు జీవనజ్యోతి ఆనంద నిలయము నందు గొప్ప అన్నదానం జరిపించారు అందరికీ సర్పంచ్ దంపతులు చేతుల మీదుగాఆప్యాయంగావడ్డించారుఎన్నోరకాల రుచికరమైన ఖరీదైన వంటకాలు ప్రత్యేకంగాఅందించిఅందరిఆకలితీర్చారుఆనందనిలయంలో ఆకలి తీర్చు కున్నప్రతిఒక్కరూనాగనబోయినవారికుటుంబానికిముక్కోటి దేవతల ఆశీస్సులు జీవితకాలమంతి ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేకమైన ధన్యవాదాలు ద్వారా తెలిపారు. మానవసేవే మాధవసేవ మానవత్వం.

# జీవి కుటుంబానికి వంద సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉంది...





### వారి పాలనలోనే పీలేరు అభివృద్ధి చెందింది

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మాజీ శాసనసభ్యుడు జివి శ్రీనాథ్ రెడ్డి కుటుంబానికి వంద సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉంది. వీరి తండ్రి స్వర్గీయ జీవి చంద్రశేఖర్‌రెడ్డిపీలేరుపంచాయతీ సమితి అధ్యక్షులు గాను శాసనసభ్యుడిగాను ఉన్నారు. అప్పట్లో చంద్ర శేఖర్ రెడ్డి పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు చేయించి 30 పడకలను మంజూరు చేయించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న గిడ్డంగుల నిరా ్మణానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్మాణాల కుకడప రోడ్డులో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రానికి స్థల సేకరణ చేశారు. తిరుపతి రోడ్డులో రహదారి శాఖ భవన నిర్మాణాలు చేయించారు. జీవి చంద్రశేఖర్ రెడ్డి శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు రాష్ట్ర సెంట్రల్ బ్యాంక్ చైర్మన్గా ఉంటూ వేలాదిమంది నిరుపేదలకు ఉద్యోగాలు ఇప్పించారు . పీలేరు నడిబొడ్డులో ఉన్న పంచాయతీ కార్యాలయం నిర్మాణ నిమిత్తం స్థల సేకరణ చేయించారు. పీలేరు, చిన్నగొట్టిగల్లు, యర్రా వారి పాలెం, కె.వి పల్లి చిన్న గొట్టిగల్లు, రొంపిచర్ల ప్రాంతాలలో సబ్స్టేషన్లు మంజూరు చేయించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న జాగాలు ప్రస్తుత విలువ కోట్ల రూపాయలలో ఉన్నది. ఆయన తర్వాత తనయుడు జీవి శ్రీనాథ్ రెడ్డి 1984 చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్గ ఓటర్ల చేత ఎన్నుకోబడ్డాడు ఆయన చైర్మన్ గా ఉన్నప్పుడు జిల్లా వ్యాప్తంగా వేలాదిమందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇప్పించారు.ఎవరి దగ్గర కూడా ఒక్క రూపాయి ఆశించకుండా నీతి నిజాయితీగా పరిపాలించారు. పీలేరులో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి సుమారు 30 ఎకరాల భూ సేకరణ చేశారు. ఇప్పుడా ఆ బస్టాండు పట్టణ నడిబొడ్డున ఉన్నది. ఇది కూడా కోట్ల రూపాయలు విలువ చేస్తున్నది అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేయించారు. తిరుపతి రోడ్ లో టీటీడీ కళ్యాణ మండపాన్ని ,వందల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాల భవనాలను మంజూరు చేయించారు. సీనియర్ సివిల్ కోర్టును మంజూరు చేయించారు. ఎర్ర వారి పాలెం మండలంలో నల్ల సముద్రం చెరువును నిర్మించారు . శ్రీనాథ్ రెడ్డి రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షునిగాను, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగాను ఉన్నారు ఇంతేగాక పీలేరులోని కోటపల్లిలో 8 సంవత్సరాల మునుపు తన సొంత నిధులతో సుమారు నాలుగు కోట్ల రూపాయలతో సతీసమేత ఆండాళ్ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు దీని తోడు కళ్యాణ మండపం భోజనశాలను కూడా నిర్మించారు. ఈ ఆలయానికి ప్రతి దినం వందల సంఖ్యలో భక్తులు తాకిడి ఉంటుంది. శ్రీనాథ్ రెడ్డి తనయుడు జీవి రాకేష్ రెడ్డి గత మూడు సంవత్సరాలుగా రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ తాత తండ్రి యొక్క వారసత్వాన్ని స్వీకరించారు. ఈ విధంగా జీవి చంద్రశేఖర్ రెడ్డి, జీవి శ్రీనాథ్ రెడ్డి చేసిన కృషితో అప్పటి పీలేరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందినది.

# విగ్రహా, ప్రాణ ప్రతిష్ట వేడుకల్లో రెడ్యం సోదరులు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** చాగలమర్రి మండలం మూడు రాళ్ళ పల్లె గ్రామంలోశ్రీ విఘ్నేశ్వర, శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, శ్రీ సాయిబాబా, శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ, ప్రాణ ప్రతిష్ట వేడుకల్లో రెడ్యం సోదరులుచాగలమర్రి మండలం, మూడు రాళ్ళ పల్లె గ్రామంలో శ్రీ విఘ్నేస్వర, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ సాయిబాబా, శ్రీ వీర భద్ర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ, ప్రాణ ప్రతిష్ట వేడుక ఆదివారం ఘనంగా జరిగాయి. మా చిన్నమ్మ మాజీ జడ్పీటీసీ సభ్యురాలు శ్రీమతి పులి వీరమ్మ, గ్రామస్తులు ఆహ్వానం మేరకు ఏపీ ఎస ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మాజీ సర్పంచ్ శ్రీమతి రెడ్యం అరుణా దేవి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.



# యూట్యూబ్‌ల' గోల'...గోల....జర్నలిజానికి అవమాన హేళ



**ప్రొద్దుటూరు,అర్బన్ మేజర్‌న్యూస్:** ప్రస్తుతం సోషియల్ మీడియాలో పేరుతో ఒక అవ మానకర జర్నలిజం కొనసాగుతోంది.రిజిస్టర్డ్ యూ ట్యూబ్ ఛానళ్ళు సమాచారం సేకరించి ప్రసారం చేస్తారు. బాధ్యతా యుతంగా ప్రవర్తిస్తారు.అయితే ఇప్పుడు చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కడు ఏదో ఒక పేరుతో యూ ట్యూబ్ చానెల్ పేరుతో సమా జాన్ని దోపిడీ చేయడానికి తెగబడుతున్నారు. రాజకీయాలలో, వీరి పనితనం ఎక్కువ. సామాన్యులను, వ్యాపార వర్గాలను యూ ట్యూబ్ చానెల్ పేరుతో బెదిరించి మామాల్లు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వున్నాయి. వీరి యూట్యూబ్ ఛానళ్ళుకు ఎటువంటి అనుమతి ఉండదు.కేవలం ఒక్కో ప్రెస్ మీట్ కు,ఒక్కో కార్యక్రమం కవర్ చేసినందుకు ఇంత అని వసూలు చేసుకుని బతికేస్తున్నారు. ప్రధాన పత్రికల్లో పనిచేస్తున్న వారికి కూడా మీకంటే మేమే అధికం అని గప్పాలు కొట్టుకుంటూ దందాలు కొనసాగిస్తున్నారు.ప్రభుత్వ గుర్తింపు ( అక్రిడేషన్ ) ఉన్న వారిని సైతం కాదని,వారు ఇన్వెస్టిగేషన్ చేసి రాసిన వార్తలకు డబ్బు తీసుకుని కౌంటర్ ఇచ్చేస్తితిలోకి దందాలు కొనసాగిస్తున్నారు. గతంలో డిఎస్పీఇలాంటి అనుమ తులు లేని యూట్యూబ్ చానెల్ వాళ్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ఇకపై వాళ్ళు ప్రసారంచేయాలనుకుంటేపోలీస్అనుమతి తప్పని సరిఅని చెప్పారు. ప్రొద్దుటూరు పట్టణం లోనే 30కి పైగా యూట్యూబ్ ఛానళ్లు ఉండగా అం దులో కేవలం మూడింటి పైన మాత్రమే అను మతులు ప్రసార అనుమతులు ఉన్నట్లు సమా చారం. మిగతావన్నీ డమ్మీలు. అయినా ప్రజల్లో పాత్రికేయులుగా,జర్నలిస్టులుగాతిరుగుతూదం దాలుకొన సాగిస్తున్నారు.ఇలాంటిఅక్రమ యూ ట్యూబ్ ఛానల్ల వారిపై పిఆర్ డిపార్ట్మెంట్, పోలీస్ శాఖ నిఘా పెట్టి జర్నలిజానికి తలవంపులుగా మారుతున్న తతంగానికి ముగింపు పలకాల్సిన అవసరం ఉంది.

# రాప్తాడు సిద్ధం సభకు తరలి వెళ్లిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలు మండల లోని అన్ని గ్రామాలు లో కూడా వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు కార్యకర్తలు రాప్తాడు లో జరుగుతున్న వైఎస్ఆర్సిపి మహాసంగ్రామానికి తండూపు తండాలుగా దాదాపు 500 వాహనాలపైగాకార్యకర్తలు బయలుదేరారు మా ఇంటి బిడ్డ అందరికీ ఆపద్బాంధవుడు పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందించిన మహానుభావుడు ఆయన తిరిగి 2024లో ముఖ్యమంత్రిగా రావాలని కార్యకర్తలు జై జై ద్వారాలు చేస్తూ వాహనాలలో బయలుదేరడం గమనార్హం చిట్వేలి మండల వైసీపీ కన్వీనర్ చెవ్వు శ్రీనివాసరెడ్డి చిట్వేలు ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ప్రజలు చేసుకున్న అదృష్టమని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు అన్ని కులాల వారికి అన్ని మతాల వారికి అన్ని పార్టీల వారికి సంక్షేమ కార్యక్రమాలను అందించిన ఘనత ఒక ముఖ్యమంత్రి కే దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ కుటుంబం అయినా సరే ప్రభుత్వం నుండి సంక్షేమ కార్యక్రమాలు అందలేదు అంటే కచ్చితంగా అందుకు తమ బాధ్యులుగా ఉంటామని తమకు రాజకీయాలు ముఖ్యము కాదని ప్రజాసేవ ముఖ్యమని వారు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ చిట్వేలిసచివాలయంకన్వీనర్హజరత్ రెడ్డి తిమ్మాయి పాలెం సర్పంచ్ బాలు అగ్రహారం వైఎస్ఆర్సిపి నాయకుడుమోసాటరాముడుఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ చిట్వేలు నుండి భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి అభిమానులు పాల్గొనడం జరిగింది

**లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ :** రాప్తాడు లో జరిగిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభకు లక్కిరెడ్డిపల్లి నుండి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జెడ్పిటిసి రమాదేవి , మాజీ ఎంపీపీ రెడ్డయ్య ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.ఆదివారం తెళ్ళవాజామునే సొంత వాహనాలు సమకూర్చుకొని జగనన్న రాప్తాడు సిద్ధం సభకు తరలి వెళ్లారు.జై జగన్ ,జై శ్రీకాంత్ రెడ్డి అంటూనినాదాలతోదారి పొడవునా హొరెత్తించారు.రాప్తాడు సిద్ధం సభ జగన్నామ స్మరణతో హొరెత్తడంతో కార్యకర్తల్లో నూతనోత్సహం నెలకొన్నది.జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్లీ 2024లో జరిగే సాధారణ ఎన్నికల్లో వైయస్సార్సీపిప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఎంపిపి సుదర్శన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాప్తాడు సిద్ధం సభను విజయవంతం చేయడానికి తరలి వెళ్లిన కార్యకర్తలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# సుగవాసి సుబ్రహ్మణ్యంని కలిసిన రాటకొండ బాబురెడ్డి

**మదనపల్లె,మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం,రెడ్డివారిపల్లికి చెందిన టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి ఆదివారం విందు ఏర్పాటు చేశారు.ఈ విందుకి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంతోపాటు మదనపల్లి టీడీపీ సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి,ఆయన తనయుడు రాటకొండ విష్ణు వర్ధన్ రెడ్డి,తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే ఎ.వి.లక్ష్మీదేవమ్మ ఇతర నాయకులు పాల్గొన్నారు.ఇందులో భాగంగా మదనపల్లె,తంబళ్లపల్లి నియోజకవర్గాలలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యచరణపై చర్చించారు.ఈ సందర్భంగా సుగవాసి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగుదేశం కంచుకోటలుగా పేరుగడించిన మదనపల్లె, తంబళ్లపల్లినియోజకవర్గాలలోవిజయమేలక్ష్యంగా పనిచేయాల న్నారు. ప్రస్తుతం అధికార వైకాపాపై ఉన్న వ్యతిరేకతను సొమ్ము చేసుకోవాలని, టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం రాటకొండ బాబు రెడ్డి మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కొరకు చేపట్టినటువంటి కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఇదే విధంగా మున్ముందు మరింత కష్టపడి పనిచేయాలని తద్వారా చంద్రబాబునుమరోసారిముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారన్నారు.



# తెదేపాలో పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరిక



**మైదుకూరు మేజర్న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోనిఖాజీపేట మండలం చెమర్లపల్లే గ్రామానికి చెందిన వైకాపా నాయకులు చింతకుంట సుబ్బారాయుడు, చింతకుంట సుభాన్ భాష,దస్తగిరి, మాబు,ఆలమూరు దస్తగిరి తదితరులు తెదేపా లో పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరిక ఖాజీపేట మండలం చెమర్లపల్లే గ్రామానికి చెందిన చింతకుంట సుబ్బారాయుడు, సుభాన్ భాష,మాబు, దస్తగిరి తదితరులు 60కుటుంబాల వారు మైదుకూరు టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో తెదేపా లో భారీగా చేరడం జరిగినది.ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నన్ను నమ్మిన కార్యకర్తలకు అన్ని విధాల ఆదుకుంటానని వారికి ఏ కష్టం వచ్చినా నేను చూసుకుంటానని అందరు కలిసి వచ్చే ఎన్నికల్లో నా గెలుపు కోసం కృషి చేయాలని నేను రెండుసార్లు ఓడిపోయిన ఈసారి నాకు ఒక విషయం అండి అభివృద్ధి చేసి చూపిస్తా నియోజవర్గాన్ని అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, జనసేన ఇన్చార్జి పందిటి మల్హోత్రా,మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి రెడ్డి,హాజరత్,భాస్కర్ రెడ్డి,వెంకటరెడ్డి, వీరయ్య, అచ్చుకట్ల జిలాన్,ఫరూఖ్, తదితర తెదేపా నేతలు,కార్యకర్తలు,నాయకులు భారీగా పాల్గొన్నారు.

# 8 మద్యం బాటిళ్లు స్వాధీనం

## ఒక వ్యక్తి అరెస్ట్

**వీరవల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం వీరబల్లి పంచాయతీ బాలసాని వాళ్ళ పల్లె సమీపంలో మద్యం బాటిల్ లు తీసుకు వెళుతున్న ఒక వ్యక్తి వద్ద నుండి 8 మద్యం బాటిల్ లను స్వాధీన పరుచుకున్నట్లు పోలీసులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మద్యం అమ్ముతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోపిగా ఉంచుతామన్నారు ఈ దాడుల్లో పోలీసులు తదితరులు పాల్గొన్నారు

# బండ లాగుడు ఎద్దుల పోటీలు ప్రారంభించిన డాక్టర్ ఇసి దినేష్ రెడ్డి

**వేముల మేజర్న్యూస్:** వేముల మండలంలోని పెర్న పాడు గ్రామం నందు నూతనంగా దాదాపు 2 కోట్ల వ్యయం తో నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత వారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సీనియర్ విభాగం వృషభ రాజములచే బండలాగుడు పోటీల ను అదివారం ఉదయం ప్రముఖ వైద్యులు ముఖ్యమంత్రి బామ్మర్ది ఇసి దినేష్ రెడ్డి , వేముల మండలం వైకాపా కన్వీనర్ నాగెళ్ళ సాంబశివారెడ్డి,ప్రారంభించారు. అనంతరం సీతారాముల కల్యాణం మహోత్సవము లో పాల్గొన్నారు, ముందుగా ప్రముఖ వైద్యులు ముఖ్యమంత్రి బామ్మర్ది ఇసి దినేష్ రెడ్డి ,కి వేముల మండలం వైకాపా కన్వీనర్ నాగెళ్ళ సాంబశివారెడ్డి అధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు దుస్సాలువ తో సన్మానించి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించరు.గత రెండు రోజులుగా వివిధ పూజా కార్యక్రమం నిర్వహించి, అలాగే కోలాటం చెక్క భజనలు, పాటకచేరి ఒంటి కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమం కి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం బండలాగుడు పోటీల లో గెలుపొందిన వృషభ లకు , మొదటి బహుమతి 150000 రెండవ బహుమతి 120000, మూడవ



# విలేకరిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న పోతు గుంట రమేష్ నాయుడు

## బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాప్తాడు లో నిర్వహించిన బహిరంగ సభలో మీడియా కవరేజ్ కోసం వెళ్లిన ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ పై అల్లరి మొక్కలు దాడి చేయడానికి భారతీయత పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది.ప్రజాస్వామ్యంలో మీడియాపై దాడులు చేయడం దుర్మార్గమైన చర్య భారతీయ జనతా పార్టీ భావిస్తున్నది.ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు తమకు, తమ పార్టీకి నచ్చిన విషయాలని మీడియా కవర్ చేయాలని అనుకోవడం సరైనది కాదు ఇటువంటి దాడులను ప్రజాస్వామ్య వాదులందరూ కూడా ఖండించాలి.వేలాదిమంది పాల్గొన్న ఈ సభలో పోలీసులు ఉండి కూడా వారి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు దాడులకు దిగడం సరైనది కాదు. ఒకవేళ మీకు వ్యతిరేకంగా వార్తలు వచ్చినట్లయితే అటువంటి వార్తలను వార్తలు కవర్ చేసిన వారిపైన ప్రజాస్వామ్య పద్ధతిలో వాటిని ఎదుర్కోవాలి తప్ప ఇటువంటి దాడులకు సరైనది కాదు. ఈ దాడులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా సమర్థిం చుకుం టారు...? ఉద్దేశ పూర్వకంగా ఒక ఫోటోగ్రాఫర్ ను దాడి చేస్తూ ఉంటే అక్కడ ఉన్న వైఎస్ఆర్సిపి అగ్ర నాయకత్వం దీనికి బాధ్యత వహించవలసి ఉంటుంది. ఇటువంటి దాడులకు పాల్పడిన వారిని గుర్తించి పోలీసులు కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది.అన్నారు.